19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం | 21 నవంబరు 2025 | పేజీలు 8

# మహిళా మార్ట్ దివాళా!!

- రూ.70 లక్షలతో ప్రారంభమై నేడు నష్టాల్లోకి మార్ట్
- మార్ట్ ముసుగులో మోసాలకు పాల్పడిందెవరు?
- మెప్మా ఉద్యోగుల అవినీతికి బలైందనేది వాదన
- మార్ట్‌పై తుది దశకు చేరిన విచారణ

మహిళా మార్ట్‌లో అమ్మకానికి ఉంచిన వస్తువులు



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ఒంగోలు నగరంలో మెప్మా పరిధిలో నిర్వహించబడుతున్న మహిళా మార్ట్ నష్టాల్లోకి వెళ్లింది. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన పలువురు మెప్మా ఉద్యోగులు ఈ మార్ట్‌ను ముంచేశారనే విమర్శలున్నాయి. సుమారు రూ.70 లక్షల పెట్టుబడితో ప్రారంభమైన మార్ట్‌లో నేడు కనీసం రూ.7 లక్షల విలువైన సరుకులు కూడా అందు బాటులో లేవు. మార్ట్ పూర్తిగా దివాళా తీసి, మూసివేత దిశగా పయనిస్తోంది. ఈ పరిస్థితులకు కారకులెవరో తేల్చే పనిలో మెప్మా ఉన్నతాధికారులున్నారు. ఆశాఖ మిషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మహిళా మార్ట్‌పై విచారణ జరుగు తోంది. నెల్లూరు జిల్లాకు చెందిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లీలారాణిని విచారణ

మిగతా 8లో

- స్వయంగా రంగంలోకి దిగిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్
- విజిలెన్స్ విచారణ చేపట్టాలని మంత్రి నారాయణను కలిసి వినతి
- ఒంగోలు నగర అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి



# మెప్మాలో అవినీతి ఎంత?!

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

పట్టణ పేదరికి నిర్మూలన సంస్థ (మెప్మా)లో జరిగిన అవినీతి ఎంత.. లేని స్వయం సహాయక సంఘాలను ఉన్నట్లు చూయించి మెప్మా ఉద్యోగులు ఎన్ని కోట్ల రూపాయల డబ్బులు కాజేశారు. నకిలీ గ్రూపులు సృష్టించి బ్యాంకు రుణాలు కాజేయడంలో కీలకంగా వ్యవహరించిన వారెవరు.. కోట్లాది రూపాయల డబ్బులు ఎవరెవరు వాటాలు వేసి పంచుకున్నారు. అనే విషయాలపై ఆపరేషన్ ప్రారంభమైంది. మెప్మాలో జరిగిన అవినీతిని వెలికి తీసేందుకు స్వయాన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు రంగంలోకి దిగారు. మెప్మాలో గతంలో జరిగిన అవినీతి, ప్రస్తుతం జరుగుతున్న అవినీతి మీద విజిలెన్స్ విచారణ జరిపించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణను ఎమ్మెల్యే కోరడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. గురువారం మున్సిపల్ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే పలు విషయాలను వినతిపత్రాల రూపంలో మంత్రి

మిగతా 6లో



సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సీఎం ఆర్ యఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం



ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.



## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయంనకు తప్పకుండా రావాలని గ్రంథాలయంలో ఉన్న ప్రతి పుస్తకం గురించి తెలుసుకుని నైపుణ్యత పెంపొందించుకోవాలని గ్రంథాలయ ధికారిణి నాళం విజయలక్ష్మి విద్యార్థులకు సూచించారు నిజాంపట్నం శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈనెల 14 తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈ ఏడు రోజులు పాటు విద్యార్థులలో నైపుణ్యత పెంపొందించుటకై వారికి కోకో, రన్నింగ్, కబడ్డీ, లెమన్ స్పూన్, స్కిప్పింగ్, మొదలగు ఆటలు నిర్వహించి ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు చివరి రోజు గురువారం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కే. గౌరీ శంకర్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మెంబర్స్ షేక్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు, వికాస్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



## అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం

చీరాల, మేజర్‌న్యూస్: టీడీపీ కార్యకర్తలు అధైర్య పడవద్దని ప్రతి కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే కొండయ్య అండగా ఉంటారని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు చెప్పారు. ఇటీవల మృతిచెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త జగ్గారపు శ్రీనివాసరావు కుటుంబాన్ని చైర్మన్ పరామర్శించారు. కార్యకర్త మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించి, ఎమ్మెల్యే కొండయ్య ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అం దజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చైర్మన్ వెంట పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## హూప్ ఆర్గనైజేషన్‌కు ఎన్‌సిసి క్యాడెట్స్ అన్నదానం

బాపట్ల, మేజర్‌న్యూస్ : బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్సిసి క్యాడేట్స్ నవంబర్ నెల నాల్గవ ఆదివారం ఎన్సిసి డే దినోత్సవం పురస్కరించుకొని నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్. సి. సి) క్యాడేట్స్ ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ ఐ హరిత, ఎన్ సి సి కేర్ టేకర్ నవ భాను మరియు ఎన్సిసి క్యాడేట్స్ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసుకొని బాపట్ల పట్టణం హూప్ ఆర్గనైజేషన్‌కు వెళ్లి అక్కడ ఎన్సిసి క్యాడేట్స్ మరియు హూప్ ఆర్గనైజేషన్ బాలికలతో కలిసి భోజనం చేసారు. అనంతరం ఎన్సిసి క్యాడేట్స్ కొంత సమయం చిన్నారులతో గడిపి మరియు వారికీ ఎన్నో విషయాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు,వైస్ ప్రిన్సిపాల్ ఐ. హరిత,ఎన్ సి సి కేర్ టేకర్ నవభాను, సి ఎస్ ఈ జి వెంకటేశ్వరి, ఈ సి ఈ మహాలక్ష్మి, ఎన్సిసి క్యాడేట్స్, హూప్ ఆర్గనైజేషన్ బాలికలు, పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: హెల్మెట్ వాడితే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చని ఎస్ ఐ రవీంద్ర అన్నారు. కర్లపాలెం సత్యవతిపేట సమీపంలో 216 జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహిం చారు. హెల్మెట్ ధరించిన వారికి ఎస్ ఐ రవీంద్ర స్వీట్స్ తినిపించి అభినందనలు తెలి పారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహన దారులకు అపరాధ రుసుము విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వేటపాలెం మేజర్‌న్యూస్ : గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయడంతో పాటు కనీస వేతనాలు అమలు చేయాలని ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూని యన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. వేటపాలెం మండల పంచా యతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం సర్వ దయ కాలనీలో బ్రాహ్మయ్య అధ్యక్షతన జరి గింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉమామ హేశ్వరరావు మాట్లాడుతూ నెలలు తరబడి జీతాలు నిలిపివేయడం అన్యాయం అన్నారు. ప్రజలకు నిత్యం శుభ్రత సేవలు అందించే కార్మి కుల సంక్షేమం చూసే బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఉద్ఘాటించారు. పంచా యతీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ లాంటి చట్టబద్ధ సౌక ర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ చీరాల డివిజన్ నాయకుడు ఎన్. బాబురావు మాట్లాడుతూ పని ముట్లు, యూని ఫామ్, చెప్పులు సమయానికి అందించాల న్నారు. కార్మికులపై వేధింపులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరి ష్కరించకపోతే ఆందోళనలకు సిద్ధం అవుతా మని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎమ్. అయ్యప్పరెడ్డి, కో కన్వీనర్ శ్రీని వాస్, కరి ఆంజనేయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్రా నాగమణి జన్మదిన వేడుకలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య సతీమణి, మండల మాజీ ఎంపీపీ నర్రా నాగమణి జన్మదిన వేడుకలను గురువారం నిజాంపట్నంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆమెకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్రా సుబ్బయ్య యువసేన ఆధ్వర్యంలో అభిమానులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేకును నర్రా నాగమణి చేతుల మీదుగా కట్ చేయించి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, బీసీ సంక్షేమ సంఘం యువజన నాయకులు నర్రా సునీల్, నిజాంపట్నం పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షులు నరేష్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు కొనికి వెంకట్రావు, బడుగు శివ రాకేష్, గాలి రాజు, టీడీపీ నాయకులు నాయుడు గోపి, లంకె మీర య్య, నర్రా వెంకటేశ్వర్లు, కన్నెటీ శ్రీనివాసరావు, రామకృష్ణ, గ్రామస్తులు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలను జీవితంలో మరెన్నో జరుపుకుంటూ సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

## పుస్తక పఠనంతోనే సామాజిక చైతన్యం: మన్నం




అద్దంకి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం అద్దంకి పట్టణంలో ర్యాలీ చేపట్టారు. పలు హై స్కూల్స్, కాలేజీల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని గ్రంథాలయం దగ్గర నుండి మున్సిపల్ ఆఫీస్,, పాత బస్టాండ్ మీదగా అంబేద్కర్ విగ్ర హం వరకు పుస్తకంతో నడక ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమనకు సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకర్ దత్తు అధ్యక్షత వహించి నారు. పుస్తకం చేత పట్టుకొని' పుస్తకంతో నడక "ర్యాలీలో 200 మంది విద్యార్థులకు పైగా ఉన్న ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది. గ్రంథాలయ వారోత్సవాల ప్రోగ్రామ్ ఆర్గనైజర్ అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ పుస్తక పఠనం, సాహిత్యం తోనే స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ నియంతృత్వ పోకడను ఎదిరించేలా సామాజిక చైతన్యాన్ని నింపిన గ్రంథాలయ ఉద్యమం అని అన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, గ్రంథాలయ శాఖ అధికారిని సిహెచ్ వివెల్ వసుంధర దేవి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య, రిటైర్డ్ ఆర్మీ సిహెచ్ శేషారెడ్డి, రిటైర్డ్ లైబ్రేరియన్ సిహెచ్ సుగుణ రావు, రిటైర్డ్ సిండికేట్ బ్యాంక్ మేనేజర్ తాళ్లూరు బాబు రావు, మల్లాది శ్రీనివాసరావు, డాక్టర్ ఆనంద్, కే బుజ్జి బాబు, సాయిబాబా ఐటిఐ ప్రిన్సిపాల్ బీరయ్య, ఆదినారాయణ, అబ్రహం, రాజు, నాగేశ్వరరావు, దస్తగిరి, పవన్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: వాని పాలెం మండలం చందోలు హైవేపై పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలను నిర్వహించారు. చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోగల వాహనదారులందరికి ప్రత్యేక సూచనలు చేస్తూ రోడ్ సేఫ్టీ విధానాలను అనుసరించాల్సిందిగా ఏఎస్ఐ రామయ్య సూచించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ వాహనదారులతో మాట్లాడుతూ ప్రమాదాలు చెప్పి రావు గనుక ప్రతి ఒక్కరు కూడా రోడ్ సేఫ్టీ విధానాలను తూచ తప్పక పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం చేయాలని కోరారు. ఈ క్రమంలో వాహనదారులు పెళ్లి కార్డులు ఇచ్చి వస్తున్నాము అని ఏఎస్ఐ రామయ్యకు బదులు ఇవ్వగా పెళ్లి కార్డులు ఇస్తే ప్రమాదాలు జరగవా? అని వాహనదారులను గద్దించి, హెల్మెట్లు ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచిం చారు. ఈ తనిఖీలలో చందోలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ప్రసన్నాంజనేయునికి అరటి పండ్ల పూజ



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దం కి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామికి అమావాస్య సందర్భంగా గురువారం దశ సహస్ర కధలీఫలార్చన అంగరంగ వైభవంగా జరిగింది. ఉభయ దాతలుగా అద్దంకి పట్టణానికి చెందిన కొత్త మాసు రమేష్ బాబు, దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించు కుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు, పాలక మండల అధ్యక్షులు చుండూరి మురళి సుధాకర్ రావు మరియు సభ్యులు నూతి ప్రసాదు ,సురేష్ బాబు, వెంకటరత్నం ,నాగమ్మ, కోనంకిసుబ్బారావు, ఆకుల కోటేశ్వరమ్మ కోటేశ్వరరావు, వెంకట నారాయణమ్మ, గోపికృష్ణ ,మద్దా సునీత ఆంజనేయులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం 58వ అంతర్జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు ఘనంగా జరిగినట్లు గ్రంథాలయ నిర్వాహకులు జి, వర్ధన్ రాజు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వివిధ పోటీలలో విజేత అయిన వారికి గ్రామ మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు. మండల టిడిపి మాజీ అధ్యక్షులు కామని విజయకుమార్, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, ఏఎంసి డైరెక్టర్ తోకల భారతి చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య హై స్కూల్, భాష్యం హై స్కూల్, శాతవాహన పబ్లిక్ హై స్కూల్, క్రాంతి పబ్లిక్ హై స్కూల్‌కు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం




## పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రైవేటీకరణ చర్యలు వేగవంతం చేస్తుందని, అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అటువంటి చర్యలను వెనక్కి తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడియస్‌యూ రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఒంగోలు నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి ఆందోళన నిర్వహించారు. భారతదేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీక రిస్తున్నారని, అందులో భాగంగా వైద్య, విద్యారంగాన్ని ప్రైవేటీ కరించ, ఆదానీ,అంబానీ చేతుల్లో పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాయని ఇటువంటి ప్రయత్నాలు వెనక్కి తీసుకోవాలని లేదంటే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సిసింద్రీ బాబు, నాయకులు వి. కోటి, సిహెచ్, సాంసన్, చంద్రశేఖర్, సచిన్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నారాచీ హత్య కేసులో హతుడి కుమారునికి ఉద్యోగం, భార్యకు పెన్షన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శివారు నారాచి రెస్టారెంట్లో 2023లో జరిగిన మాల కులస్తుడు మొలతోటి వెంకటరావు హత్య కేసులో, హతుడి కుమారుడు నరహరికి ప్రభుత్వ ఉద్యోగం, భార్య మాధవికి ఎస్సీ ఎస్టీ మంత్లీ పెన్షన్ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ రాజా బాబు దళిత హక్కులనేత నీలం నాగేంద్రరావు సమక్షంలో బాధితులకు అందజేశారు. గురువారం ఒంగోలు ప్రకాశం భవనంలోని కలెక్టర్ ఛాంబర్‌లో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు ఆధ్వర్యంలో బాధితులతో పాటు దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు చప్పిడి వెంగళరావు, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, దళిత నాయకులు కాకుమాను రవిలు కలెక్టర్ రాజాబాబును కలిశారు. కలెక్టర్ నుంచి ఉత్తర్వులు తీసుకున్న అనంతరం నీలం నాగేంద్రరావు మొలతోటి హతుడు వెంక్రటావు హత్య కేసు పూర్వాపరాలను మీడియాకు వివరించారు.

# విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలి: కమిషనర్

కనిగిరి, మేజర్‌న్యూస్:విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కనిగిరి మున్సిపల్ కమిషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రంథాలయాలను వినియోగించు కుంటే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని వారిని ఆ దిశగా ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తీసుకోవాలని ఆయన సూచించారు. తాను కూడా కనిగిరి గ్రంథాలయంలో చదివానని ఆ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస అవ్వకుండా



చదువు మీద ఆసక్తి పెంచుకోవాలని దేశ నాయకుల చరిత్రలు తప్పనిసరిగా చదవాలని అందుకు గ్రంథాలయాలు ఎంతో తోర్పడతాయని అన్నారు. కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం చేసే విధంగా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధికి నా వంతు కృషి తప్పని సరిగా చేస్తానని తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో టీడీపి మైనారిటీ సెల్ నియోజక వర్గం అధ్యక్షులు షేక్ జంషీర్, నియోజకవర్గ సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు గయాజ్ భాష, కనిగిరి పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ షేక్ షరీఫ్, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు రహిమాన్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, టీడీపి నాయకులు తిరుపతయ్య, మస్తాన్ బాబు, అఖిల, వలి, షఫీ,బడే భాయ్, ఖాదర్ ఖాన్, ఎస్దాని భాష తదితరులు పాల్గొన్నారు .

## పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మస్తాన్

పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా షేక్ మస్తాన్ నియమితులయ్యారు. ఆ మేరకు ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించారని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఎన్నడూ ఓమ్ము చేయ నన్నారు. భవిష్యత్తులో మార్కాపురం నియోజకవర్గంలో టిడిపి బలోపేతా నికి తన శక్తికి మించి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, మండల, పట్టణ టిడిపి నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంఎస్‌పిఎస్ డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి కరపత్రం ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 6వ తేదీన జరుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సభ కరపత్రాన్ని గురువారం కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను స్మరించుకో వాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ మాట్లా డుతూ గత 6 సంవత్సరాలుగా డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ వర్ధంతి సభ ఒక పండుగ వాతావరణంలో జరుపుతున్నామని, దాన్లో భాగంగా ఈ సంవత్సరం కూడా ఒంగోలు ఎన్జీవో భవనంలో డిసెంబర్ 6వ తేదీన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి లిసామాజిక పరివర్తన అవార్డులు' ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు వెంగళరావు, ఎమ్మెస్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు తేళ్ల జయరాజు, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాస రావు, దళిత నాయకులు కాకుమాను రవి, తదితరులు పాల్గొన్నారు.



## బాలలు తమ హక్కులను వినియోగించుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్:మండలంలోని లింగారెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్. పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. సూపర్వైజర్ పార్వతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలలకు రాజ్యాంగం కొన్ని హక్కులను కల్పించిందని విద్యా, రక్షణ, జీవించే హక్కు, అభివృద్ధి, భాగస్వామ్యం గుర్తింపు హక్కు, వ్యక్తీకరణ, వివక్షత లేని హక్కు, బాల్యవివాహాల నిర్మూలన హక్కు, బాలకార్మిక నిర్మూలన హక్కు ,సురక్షితమైన వాతావరణము, సమానత్వ హక్కు,అభిప్రాయం తెలిపే హక్కు మొదలైన హక్కులను గూర్చి తెలియజేశారు.విద్యార్థులు నిర్భయంగా పాఠశాలకు వచ్చి చదువుకోవాలని మీ హక్కులకు ఎలాంటి భంగం కలిగించిన 1098కి ఫోన్ చేయాలని, బాలల హక్కుల చట్టం 2005ను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.కోటిరెడ్డి, స్కూల్ అసిస్టెంట్ జె.అశోక్‌కుమార్, అంగన్వాడి కార్యకర్త సరస్వతి, సహాయకురాలు భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువులకు బదులు కషాయాలు వాడాలి



సంతమాగులూరు మేజర్ న్యూస్: ప్రస్తుత వ్యవసాయ రంగంలో రసాయనక ఎరువులకు బదులు వివిధ కాషాయాలతో తయారుచేసిన జీవామృతాలను తయారు చేసుకుని వాడుకోవాలని ఎఫ్‌ఎంటి శిరీష అన్నారు. మండలంలోని ఏల్చూరు గ్రామంలో గడ్డం వీరారెడ్డి బి ఆర్ సి సెంటర్ నందు రసాయనిక ఎరువులకు బదులు వివిధ కషాయాలతో తయారుచేసిన జీవామృతాలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా 50 కేజీల అగ్నిస్త్రం తయారుచేసి అందు బాటులో ఉంచినట్లు ఆమె తెలిపారు గ్రామంలోని రైతులకు కావాల్సిన అన్ని రకాల తెగుళ్ల పురుగుల నివారణకు ఈ జీవామృతం ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి వీరారెడ్డి రవణమ్మ యూనిట్ ఇన్చార్జిలు నాగూర్‌వలి, బాజీ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: గత వారం రోజులుగా స్థానిక శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న 58వ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసినట్లు గ్రంథ పాలకులు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా సంతమాగులూరు ఎంపీపీ ఎలమంద సర్పంచ్ పుచ్చకాయల నాగేశ్వరరావు కార్తికేయ విద్యాసంస్థల చైర్మన్ శివారెడ్డి బీసీ హాస్టల్ వార్డెన్ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలి



సంతమాగులూరు మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించాలని అనుకోకుండా జరిగే ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్సై మేధర మెట్ల పట్టాభి రామయ్య తెలిపారు విజువల్ పోలీసులో భాగంగా గురువారం పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు జంక్షన్లో ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించారు ఎస్సై పట్టాభి రామయ్య చొరవతో ద్విచక్ర వాహనదారులు అక్కడికక్కడే హెల్మెట్ కొనుగోలు చేసి ధరించారు ఎస్సై చేపట్టిన అవగాహన కార్యక్రమం పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## ఆంజనేయస్వామి దేవస్థాన పునర్నిర్మాణం కోసం వితరణ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని శ్రీ సువర్చల సమేత ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణ కొరకు గురువారం పాపినేని సత్యనారాయణ (కేశవ కూల్‌డ్రింక్స్) వారి చెల్లెలు విజయవాడ వాస్తవ్యులు గొల్లపూడి విజయ్ కుమార్ నాగ ఫణీశ్వరి దంపతుల వారి కుమారుడు అరుణ్ కుమార్ వారి అల్లుడు వెంకట సాయి కుమార్ శ్రేయ రూ.5,00,116 భారీ విరాళం చెక్కును బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు కు అందించారు. వారి మేనకోడలు పరిమి పూర్ణచంద్రరావు నాగసుధా దంపతులు రూ.10,001ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజుకు చెక్కు రూపంలో అందించారు. కార్యక్రమాలు కేశవ కూల్ డ్రింక్ షాప్ యజమానులు టీటీడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రసన్నాంజనేయ స్వామి హుండీ ఆదాయం 39.76 లక్షలు

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి హుండీ ఆదాయం గురువారం లెక్కించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన లెక్కింపు కార్యక్రమం సాయంత్రం 6 గంటల వరకు జరిగింది. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా కోటప్పకొండ దేవస్థానం సహాయ కమిషనర్ చంద్రశేఖర రావు వ్యవహరించారు. ఆగస్టు 13వ తేదీ నుండి గురువారం వరకు అనగా 99 రోజులకు 39.76 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడు, చైర్మన్ చుందూరు మురళి సుధాకర్ రావు తెలిపారు. నగదు తో పాటు 60 గ్రాముల బంగారం, 1540 గ్రాముల వెండి ఆదాయంగా సమకూరినట్లు తెలిపారు.



## వైభవంగా పడి పూజ మహోత్సవం

దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో బుధవారం అయ్యప్ప శివ స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన పడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఆలయ ప్రాంగణంలో భజనలతో హారతులతో భక్తి రసమయ వాతావరణం సంతరించుకున్నది. కార్తీక అమావాస్య పుర స్కరించుకొని మహన్యాస పూర్వక మహా రుద్రాభిషేకాలు అరటి మండపాలతో అయ్యప్ప స్వామి వారి పడిపూజ భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భైరవా నంద స్వామి పరివేక్షణలో పూజారి మాణిబాబు శర్మ, గురుస్వామి వెంకటేశ్వర్లు, శివలింగానికి, అయ్యప్ప విగ్రహానికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి రకరకాల పూలతో అందంగా అలంకరించారు. గ్రామాల నుంచి మాల దీక్ష దారులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. స్వాములకు భక్తులకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# భైరవకోనలో కార్తీక దీపాలంకరణ పూజలు





సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక క్షైవక్షేత్రమైన భైరవకోనలో కార్తీకమాసం చివరిరోజు అమావాస్య సందర్భంగా బుధవారం సాయంత్రం దేవస్థానం పరిసరాలను కార్తీకదీపాల వెలుగులతో దీపాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు (ఛైర్మన్)ముప్పాళ్ల శ్యామసుందరరాజు అధ్వర్యంలో అర్చకులు వెంకట నరసయ్య, రామ్మూర్తిశర్మ,సుధాకరశర్మ అర్చకుల బృందం శ్రీత్రిముఖదుర్గ అమ్మవారు, కాలభైరవేశ్వర, నగరేశ్వర స్వామి ఇతర శివలింగాలకు అభిషేకం నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమా లలతో అలంకరణ చేసి కుంకుమార్చన ఇతర పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం దేవస్థానం ఆవరణమంతా కార్తీకదీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఓ వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ల శ్యామసుందరరాజు కుటుంబ సభ్యులు, ఏ.కొత్తపల్లి సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల నారాయణరాజు దంపతులు, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ గుంటి మడుగు వెంకటరామరాజు దంపతులు, దేవస్థానం సిబ్బంది, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపులో ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శాఖ గ్రంథాలయ అధికారి ఏ శివాజీ గణేషన్ అధ్యక్షత వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయాలు అంటే విజ్ఞాన కేంద్రాలని తప్పనిసరిగా విద్యార్థిని విద్యార్థులు ఖాళీ సమయాలలో పాఠ్య పుస్తకాలతో పాటు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను కూడా చదువుకొని ఉన్నత స్థానానికి రావాల్సిందిగా తెలిపారు. నేటి యువత సెల్ ఫోన్స్ ఆకర్షితులవుతున్నారని, అలాకాకుండా గ్రంథాలయాలకు వెళ్లి అక్కడ ఉన్న పుస్తకాలను చదువుకొని ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి నూతన భవనం తప్పనిసరిగా నిర్మిద్దామని తెలిపారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు నిరుద్యోగులకు వారి జీవితంలో ఉన్నత స్థితికి చేరటానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చేపల సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శేషాద్రి నాయుడు, కళ్ళం హరినాద్ రెడ్డి, సేలం శ్రీనివాసరావు శ్రీమన్నారాయణ బోర్డ రామసుబ్బారావు జి వి కోట వెంకటేశ్వర రెడ్డి వివిధ స్కూల్స్ చెందిన టీచర్స్ పట్టణ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి అవార్డు జిల్లాకు వచ్చేలా కృషి చేయాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో కేంద్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేసి జిల్లా కు ప్రధానమంత్రి అవార్డు వచ్చేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.గురువారం రాత్రి జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు హాల్ నందు 2026 సం, ప్రధానమంత్రి అవార్డుల కు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో కేంద్ర ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేసి జిల్లా కు ప్రధానమంత్రి అవార్డు వచ్చేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. 2026 ఏప్రిల్ 1 ప్రధానమంత్రి అవార్డు అందజేయడం జరుగుతుందని.దేశంలో 747 జిల్లాల కలెక్టర్లు ప్రధాన మంత్రి అవార్డుకు దరఖాస్తులు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి యం %d% హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ,సి పి ఓ.ఏ ఎస్ రాజు, పి డి లు, ఐసిడి ఎస్,గృహా నిర్మాణ సంస్థ రాధమాదవి, వెంకటే శ్వర రావు, గ్రామ వార్డుల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాలధారణ స్వాములకు బిక్ష వసతి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠం నందు అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవానీ, గోవిందా మాలధారణ స్వాములకు గురువారం మండలంలోని అరివేముల గ్రామానికి చెందిన యం.రాయుడు, నాగమణి దంపతులు కుమారుడు పుట్టినరోజు సందర్భంగా స్వాములకు బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా స్వాములు బిక్షదాత రాయుడును పీఠం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, స్థానికులు, బిక్షదాత కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇష్టకామేశ్వరిదేవి ఆలయాన్ని సందర్శించిన సమాచార కమిషనర్ సునీల్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ డా.చావలి సునీల్ ఇటీవల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శనం, అనంతరం అటవీ శాఖ ప్రోటోకాల్ బృందం దోర్నాల తహసీల్దార్‌లతో కలిసి అరణ్యంలో ఉన్న ఇష్టకామేశ్వరి దేవి ఆలయాన్ని సందర్శించారు.ఇష్టకామేశ్వరి ఆలయం సమీపంలోని ఉన్న ఆదివాసులు. గ్రామస్తులు తమ సమస్యలను కమిషనర్ కి వివరించారు. ముఖ్యంగా వర్షాల సమయంలో వారి గ్రామంలో ఉన్న వాటర్ మోటార్ పనిచేయకుండా పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కొత్త మోటార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసుకున్నారు. చెంచు గిరిజనుల గ్రామస్తుల సమస్యను అర్థం చేసుకున్న కమిషనర్. వెంటనే తహసీల్దార్, అటవీ శాఖ అధికారులకు ఆ విషయాన్ని పరిశీలించి, కొత్త మోటార్, సోలార్ డ్రైవ్, ఏర్పాటు ఖర్చులపై అంచనా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అధికారుల అంచనా ప్రకారం అవసరమైన మొత్తం రూ. 55,000గా నిర్ణయించబడింది. చెంచు గిరిజనులగ్రామస్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, కమిషనర్ అటవీ శాఖకు రూ.55వేలు పంపిణీ చేసి, వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. అమ్మవారి దయతో, గ్రామ ప్రజల బోరు మోటార్ సమస్యను పరిష్కరించేందుకు అమ్మవారు నన్ను ఒక సాధనంగా ఉపయోగించు కున్నారని భావిస్తున్నాను అని కమిషనర్ అన్నారు. ప్రస్తుతం అటవీ శాఖ పనులు ప్రారంభించగా, మరో రెండు రోజులలో కొత్త మోటార్ ఏర్పాటు పూర్తి కానుందని తాసిల్దార్ అశోక్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఆదివాసీల అభ్యున్నతికి కమిషనర్ చూపిన స్పందన చెంచు గిరిజనులుహర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి వెలుదండ నాగేశ్వరరావు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్ న్యూస్ : కనిగిరి మండలం పునుగోడు గ్రామానికి చెందిన తోక చిన్న నరసయ్య ఈ ఏడాది మార్చి 1న సింగిల్ ఫేస్ కరెంట్ ట్రాన్స్ ఫార్మర్‌పై పడటం వలన దురదృష్టవశాత్తు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈదుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా సహాయం బాధిత కుటుంబానికి మంజూరు చేసింది. ఈ ఎక్స్‌గ్రేషియా శాంక్షన్ కాపీని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ ఉమాకాంత్ సమక్షంలో మృతుడు నరసయ్య భార్య తోక సుబ్బరత్తమ్మకి గురువారం అందజేశారు . ఈ సంధర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో కనిగిరి ప్రాంతానికి చెందిన విద్యార్థులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైన సందర్భాల్లో వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రేషియా అందజేసి అండగా నిలిచిన విషయాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ ఉమాకాంత్, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి ,నాయకులు గాయం తిరుపతిరెడ్డి ,ఓబుళరెడ్డి ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## హాస్టల్స్‌లో మంచి భోజనం అందించాలి: మేయర్

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగర పరిధిలోని సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు మంచి బోజనం, వసతి అందించాలని నగర మేయర్ గంగాడ సుజాత వసతి గృహాల వార్డెన్‌లను ఆదేశించారు. సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల అడ్వయిరీ కమిటి సమావేశం అడ్వయిజరీ కమిటి చైర్మన్ హొదాలో గురువారం ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి నగరంలోని 10వసతి గృహాలలో ఉన్న విద్యార్థుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ హాస్టల్స్‌లో పరిశుభ్రత పాటించాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మంచిబోజనం అందించాలని వార్డెన్లకు సూచించారు. ఈసమావేశంలో ఎఎస్ డబ్ల్యుఓ టి.లింగయ్య, పలుహాస్టల్స్‌కు సంబంధించిన వార్డెన్లు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్‌కు దూరంగా ఉండండి

## పుస్తకాలు చదువుతూ మేధస్సును పెంచుకోండి

## 58వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవ ముగింపు వేడుకలో జేసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

సెల్ ఫోన్‌కు దూరంగా ఉంటూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాల కృష్ణ విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవ ముగింపు వేడుకలో జేసి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులకు కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. అందులో భాగంగా చినిగిన చొక్కా అయినా వేసుకో కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం చెప్పారు. పుస్తకం ఎంతో జ్ఞానాన్ని పెంపొంది స్తుందన్నారు. వారంలో ఒక్కరోజు అయినా గ్రంథాలయాన్ని సందర్శించి మీరు ఏదో ఒక ఆక్టివిటీని అలవర్చుకొని అది పేపర్ చదవడం డ్రాయింగ్ వేయడం మొదలగునవి ఆక్టివిటీలో పాల్గొని మీ జ్ఞానాన్ని పెంపొందించుకొనవల్సిందిగా




సూచించారు. సెల్ ఫోన్‌కు దూరంగా ఉండి వార్తాపత్రికలను పుస్తకాలను చదవడం అలాగే మీ కలలను డెవలప్ చేసుకొనవలసినదిగాను, మీకు నచ్చిన కలలు సంగీతము నృత్యము డ్రాయింగ్ పెయింటింగ్ మొదలగునవి డెవలప్ చేసుకుని ఒక్క చదువుకే ప్రాధాన్యత ఇవ్వకుండా కలలను కూడా ప్రోత్సహిస్తూ ముందుకు వెళుతూ మీ గమ్యాన్ని మీరు చేరుకోవాల్సిందిగా సూచించారు. వారం రోజుల పాటు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జీవి శివారెడ్డి, ఇన్చార్జి డిప్యూటీ లైబ్రేరియన్ కె.సంపూర్ణమ్మ, సందీప్ అనిల్, శివకుమారి, గోవిందమ్మ, కార్యాలయ సిబ్బంది సాంసన్, కృష్ణవేణి ,మృదుల్ కుమార్, గ్రంథాలయ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాలబైరవ దేవస్థానంలో కార్తీక బహుళ అమావాస్య వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్ర గుంట గ్రామ సమీపంలో ఉన్న కాలభైరవ దేవస్థానం ఆలయంలో గురువారం బహుళ అమావాస్య సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. పూజలు అనంతరం వచ్చిన భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం కూడా చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. కాలభైరవ స్వామికి పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో భైరవ స్వామి ఆలయంలో చేరడంతో ఆలయం కిక్కిరిసింది.



# బూటకపు ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి

## మీడియాతో సిపిఐ జాతీయ కార్యదర్శి కే.రామకృష్ణ డిమాండ్




ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం చేస్తున్న బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రామరాజ్యం పేరుతో రాక్షస పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతిరోజు నక్సలైట్లను దారుణంగా కాల్చి చంపటమే పనిగా పెట్టుకున్నారన్నారు. నక్సలైట్లు వద్ద పోలీసులు ఉన్నారని, పారా మిలిటరీ దళాలు ఉన్నాయని, ఆయుధాలు ఉన్నాయనే పేరుతో కేంద్ర బలగాలు అమాయకులైన గిరిజన ప్రజలను ఎన్కౌంటర్ల పేరుతో చంపటం ఎంతవరకు సబబు అన్నారు. తాము చర్చలకు సిద్ధమని ఒక పక్కా నక్సలైట్లు ప్రకటనలు చేస్తున్నప్పటికీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మానవ మారణ కాండను కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిపుత్రులను చర్చలకు పిలిసి వారి సమస్యలను చర్చించి, వాటికి పరిష్కార మార్గం చూపాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా మారణ కాండను సృష్టిస్తుందన్నారు. బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు ఎంఎ సాలార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశం సుభిక్షం: కల్యాణ్ చక్రవర్తి

## 20 మంది బిజేపిలోకి చేరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 20 మంది గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెల్స్ కో - కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి మాకినేని అమరసింహం ఆధ్వర్యంలో వారంతా పార్టీలో చేరారు. గుత్తి శ్రీధర్, జీ. శివ కృష్ణ, వాసుదేవ్, కిషోర్ కుమార్‌తో సహా మరో 20 మందికి పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోడీ, ఎన్డీయే ప్రభుత్వంలో జరుగుతున్న ఎన్నో



అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రంలో, జిల్లాలో బీజేపీ నాయకులు చేస్తున్న కృషి గురించి కమ్మిశెట్టి లక్ష్మి, నగేశ్ బాబు ద్వారా తెలుసుకుని, ఆకర్షితులై పార్టీలో చేరినట్లు 20 మంది కార్యకర్తలు తెలియజేశారు కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉండే పార్టీ బీజేపీ అని ఆయన అన్నారు. ఒకేసారి ఇంతమంది పార్టీలో చేరడం ఆనందంగా ఉందని పార్టీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు చెప్పార. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్, జిల్లా మాజీ అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, బీజేపీ నాయకులు సత్యవతి, దండు శ్రీనివాస్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# దాతలను సన్మానించిన శివాలయం ఆలయ కమిటీ

పొదిలి, మేజర్‌న్యూస్: కార్తీక మాసంలో భక్తులకు అన్ని విధాలా సహకరించిన దాతలను గురువారం ఆలయ కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, పాలకమండలి సభ్యులు ప్రత్యేకంగా పట్టు వస్త్రాలతో సత్కరించారు. ముందుగా దేవస్థానంలో కార్తీక అమావాస్య సందర్భంగా స్వామి వారికి రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి సమక్షంలో దాతలను సన్మానించి పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య మాట్లాడుతూ కుల



మతాలకు అతీతంగా ఈ సంవత్సరం కార్తీకమాసంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, శివాలయం చంద్ర, కొనకనమిట్ల మండలం టిడిపి అధ్యక్షుడు తాటి రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, శివాలయం పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దర్శి, మేజర్‌న్యూస్ : దర్శి పట్టణంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు విద్యుత్ శాఖ ఏఈ డి ఏ సచ్చన్ కుమార్ తెలిపారు. ఉదయం 08:00 గంటల నుండి 11:00గంటల వరకు దర్శి 11కెవి గాంధీనగర్ ఫీడర్‌లో ట్రాన్స్ఫార్మర్ ప్రక్కకు మార్పు పనులు నిమిత్తం 11కేవీ లైన్ పరిధిలో ఉండే బాలాజీ వెన్చర్, గాంధీనగర్, ఎల్. పి. రోడ్డు, కిజిజి స్కూల్ రోడ్డు, దద్దాలమ్మ గుడి ఏరియా, టీచర్స్ కాలనీ, హ్యాపీ హోమ్స్, కొత్త రెడ్డిపాళెం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపవేయబడునని ఎ. ఈ తెలిపారు. కావున దర్శి వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించగలరని వినియోగదారులను ఏఈ.డి.ఎ. సచ్చన్ కుమార్ కోరారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## వినికిడి లోపం బాలుడికి ఎస్-7 స్పీచ్ ప్రాసెసర్ అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి మేరకు వినికిడి లోపంతో బాధపడుతున్న బాలుడికి ఎంపి ల్యాండ్స్ నిధుల నుండి రూ. 4,05,400 ఎస్ -7 స్పీచ్ ప్రాసెసర్‌ను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మంజూరు చేశారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లోని బాలునికి కలెక్టర్ అందజేశారు. 5వ తరగతి చదువుతున్న మహమ్మద్ ఫర్హాన్ (11) కబేళా బజార్, ఒంగోలు నివాసి వినికిడి లోపంతో బాధపడుతున్నారు. ఎస్ -7 స్పీచ్ ప్రాసెసర్ మంజూరు కొరకు ఒంగోలు ఎంపి మాగుంట కలెక్టర్‌కి అభ్యర్థన చేశారు. వారి అభ్యర్థనను సానుకూలంగా పరిశీలించి, ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ. 4,05,400 ఎస్ -7 స్పీచ్ ప్రాసెసర్‌కు మంజూరు చేసి యంత్రాన్ని అందజేశారు. ఎస్-7 స్పీచ్ ప్రాసెసర్ పొందిన లబ్ధిదారుడు మహమ్మద్. ఫర్హాన్ వారి తల్లి షేక్ సబిహా, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సి.హెచ్ సువార్తతో పాటుగా గౌరవ జిల్లా కలెక్టర్‌ని కలిసి తన కుమారునికి అందించిన అమూల్య సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ బాలుడితో వినికిడి యంత్రం పని తీరుపై అడిగి తెలుసుకున్నారు.

## భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడుకోవాలి




దర్శి, మేజర్‌న్యూస్ :భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారిని కే రాధా కోరారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం దర్శి -4, బోట్లపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులు వరి కి బదులు గా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని తద్వారా తక్కువ సాగు ఖర్చుతో ఆదాయం పొందడమే కాక, భూగర్భ జలాలను సంరక్షించుకోవాలి. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని, భూమి ఆరోగ్యాన్ని మెరుగు పరచటం మన బాధ్యత, అప్పుడే మనం భావితరాల వారికి మంచి సారవంతమైన భూమిని అందించగలం. అందుకొరకు పచ్చి రొట్ట ఎరువులు, జీవన ఎరువులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## గుడ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన




దర్శి,మేజర్‌న్యూస్: బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా తిమ్మాయపాలెం గ్రామం మండల పరిషత్ స్కూల్ నందు ఈరోజు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ కన్వీనర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు వెంకట్రావు మాట్లాడుతూ పిల్లలకు వారి హక్కుల గురించి అలాగే అందరికీ విద్య, ఆరోగ్యం, రక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సమానత్వం పై వారికి అవగాహన కల్పించడం జరిగింది తదుపరి వారికి ఆటలు ఆడించి పిల్లలకు బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు అరుణ కుమారి, ఎంపీటీసీ సుబ్బులమ్మ, గ్రామ సమైక్య సంఘం అధ్యక్షురాలు విజయమ్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ నియంతృత్వాన్ని ఎండగట్టిన గ్రంథాలయ ఉద్యమం



దర్శి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటీష్ నియంత పోకడలను పాలనాను గ్రంథాల ఉద్యమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి బ్రిటీష్ నియంత పాలనను ఎండగట్టిన గ్రంథాలయ స్ఫూర్తి దేశ చరిత్రలో అందరికీ ఆదర్శమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం టి. రంగారావు అన్నారు. శాఖా గ్రంథాలయం దర్శి నందు ఘనంగా వారోత్సవాల ముగింపు వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయాలను ఉపయోగించుకుంటే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని వారిని ఆ దిశగా ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ చిరిగిన చొక్కా అయినా వేసుకోగా నీఒక పుస్తకం కొనుక్కో సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం చెప్పారని అన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు టీ. నర్సిరెడ్డి, ఎం. లావణ్య ఎస్. పద్మ, పి. వరలక్ష్మి, జి. ఎలిసెమ్మ, జెడ్‌హెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం రంగారావు, కృష్ణ ప్రసాద్, బీడీసీఎల్ నిర్వాహకులు బి. కోటయ్య, సుధాకర్, డేవిడ్, భూషణం గోపి, పి. పద్మావతి సుజాత, పాఠకులు పాల్గొన్నారు.

# మెప్మాలో అవినీతి ఎంత?!

**మొదటి పేజీ తరువాయి** దృష్టికి తీసుకువెళ్లారు. ఒంగోలు నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, పోతురాజుకాలువ, నల్లకాలువల ఆధునీకరణకు నిధులిచ్చి సహకరించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు నిధులు ఇవ్వాలని, కార్పొరేషన్‌కు రావాల్సిన రూ.79 కోట్లు ప్రభుత్వం నుంచి విడుదల చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే క్రమంలో మెప్మాలో జరిగిన అవినీతి మీద విజిలెన్స్ విచారణ చేయించాలని ఎమ్మెల్యే కోరడం పట్ల సర్వత్రా ఆసక్తి నెలకొంది. అసలు మెప్మాలో అవినీతి ఎంత జరిగిందనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది.

### అవినీతి రూ.20 కోట్లకు పైమాటే...

గత వైసిపి ప్రభుత్వ హాయంలో ఒంగోలు నగరంలో స్వయం సహాయక సంఘాల మాటున సుమారు రూ.20కోట్లకు పైగా అవినీతి జరిగిందనే విమర్శలున్నాయి. నకిలీ స్వయం సహాయక సంఘాలను సృష్టించి బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేశారనేది ప్రధానమైన విమర్శ. ఈవిషయంలో అప్పట్లో ప్రాథమిక సమాచారం సేకరించిన అధికారులు పలు రకాల ప్రకటనలు చేశారు. మెప్మాలో సుమారు రూ.12 కోట్ల మేర అవినీతి జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని నాటి, నేటి నగర మేయర్ గంగాడ సుజాత స్వయంగా ప్రకటించారు. దీని మీద విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని నాడు ఆమె చెప్పుకొచ్చారు. అయితే ఆనాడు ఉన్న ప్రభుత్వ పరిస్థితులలో ఈ అవినీతి విషయం పెద్దగా వెలుగులోకి రాలేదు. ఎలాంటి విచారణ కూడా జరగలేదు. అవినీతి వెనుక నాటి ప్రజా ప్రతినిధుల వద్ద పనిచేసిన కీలకమైన ఉద్యోగులు ఉండటంతో మెప్మా అవినీతి బండారం బయటకు రాలేదని తెలిసింది. ప్రజా ప్రతినిధుల వద్ద పనిచేస్తున్న వారు, మెప్మా ఉద్యోగులు, సిబ్బంది, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సిటి మిషన్ మేనేజర్, రిసోర్సు పర్సన్‌లు ఈ అవినీతిలో భాగస్వాములు అయ్యారని సమాచారం. అందుకనే నాడు ఈ అవినీతి వ్యవహారం గుట్టుగా సాగిందని తెలిసింది.

### అదే ఒరవడి కొనసాగించారా..

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా మెప్మాలో అవినీతి కొనసాగినట్లు ఇప్పుడున్న మెప్మా అధికారులు గుర్తించారు. తమకు తెలియకుండా తమ పేరు మీద ఎవరో బ్యాంకుల నుంచి లోన్లు తీసుకున్నారని,డబ్బులు కట్టమని బ్యాంకుల నుంచి తమకు నోటీసులు వస్తున్నాయంటూ స్వయం సహాయక సంఘాలలోని పలువురు సభ్యులు మెప్మా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదుల మీద శాఖాపరమైన అంతర్గత విచారణ చేపట్టిన మెప్మా ఉన్నతాధికారులు తమ శాఖలో అవినీతి జరిగింది వాస్తవమేనని గ్రహించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి ఒరవడినే ఈ ప్రభుత్వంలోనూ ఉద్యోగులు కొనసాగించారని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. అయితే అప్పట్లో ఎంత మేర అవినీతి జరిగింది, ఇప్పుడెంత మేర అవినీతి జరిగిందనే విషయాలను నిగ్గుతేల్చలేక పోయారు. అంతర్గత విచారణ పేరుతో గత అనేక మాసాలుగా కాలయాపన చేస్తున్నారు. ఈక్రమంలో బ్యాంకుల బాధితులు ఒక్కొక్కరిగా వెలుగులోకి వస్తుండటంతో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చిందని సమాచారం.

### ప్రాజెక్టు డైరెక్టర్ వ్యవహారశైలిపై విమర్శలు

తమకు అన్యాయం జరిగిందని, తమకు తెలియకుండా తమ పేరు మీద ఎవరో లోన్లు తీసుకున్నారని స్వయం సహాయక సంఘాల నుంచి కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు వస్తున్నా ప్రస్తుత మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి ఈవిషయాలను లైట్‌గా తీసుకున్నారని సమాచారం. అవినీతి కోట్లలో ఉన్నప్పుడు అక్కడున్న పరిస్థితులను సమగ్రంగా జిల్లా కలెక్టర్ దృష్టికి, ఇతర ప్రజాప్రతినిధుల దృష్టికి మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ తీసుకువెళ్లాలి. అవినీతికి కారకులెవరో గుర్తించి అవసరమైతే వారిమీద క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేయాలి. ఇదేమి లేకుండా ప్రాజెక్టు డైరెక్టర్ విచారణ పేరుతో కాలయాపన చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల మెప్మాలో జరుగుతున్న అవినీతి వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఆఫీసులో చెక్కులు కనిపించడం లేదని, ఫైల్స్ కనిపించడం లేదని, కంప్యూటర్లు కానరావడం లేదంటూ పోలీసులను ఆశ్రయించారు. నిర్దిష్టత అనేది లేకుండా ఒక జిల్లా స్థాయి అధికారి పిల్లిమొగ్గలు వేస్తుండటం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవినీతికి కారకులెవరు.. ఎంత అవినీతి జరిగింది.. ఇందులో ఉద్యోగుల పాత్ర ఎంత.. బ్యాంకర్ల పాత్ర ఏ మేరకు ఉందనే విషయాలు ప్రాజెక్టు డైరెక్టర్ విచారించుకొని నివేదిక తయారు చేసుకోవాలి. అలా కాకుండా తమ ఆఫీసులో మూడు లక్షల రూపాయల చెక్కు కానరావడం లేదని, అందుకు ఓ ఉద్యోగి కారకుడని ఇటీవల ప్రాజెక్టు డైరెక్టర్ నగరంలోని ఓ పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించడం చర్చనీయాంశమైంది. కోట్లాది రూపాయలు కాజేసిన వారిని వదిలిపెట్టి చిన్నచిన్న విషయాలు, ఆఫీసు స్థాయిలో పరిష్కరించుకోవాల్సిన విషయాలను ఆయన పోలీసులు దాకా ఎందుకు తీసుకెళ్లారని మెప్మాలోని పలువురు ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. మొత్తంగా పీడీ వ్యవహారశైలిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అవినీతి వ్యవహారంలో ఎవరినైనా కాపాడేందుకు ఆయన ఈ విధమైన దోరణి అవలంభిస్తున్నారా... లేక మెప్మాలో జరిగిన అవినీతిని పక్కదారి పట్టిస్తున్నారా.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### కథ కంచెకు చేరుతుందా..?

మెప్మాలో జరిగిన కోట్లాది రూపాయల అవినీతిని నిగ్గుతేల్చాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆశాఖ మంత్రిని కలిసి విన్నవించడం, విజిలెన్స్ విచారణ జరపాలని కోరడంతో ఈ మెప్మా అవినీతి కథ ఏ కంచెకు చేరుతుందోననే చర్చ ప్రారంభమైంది. ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తే మెప్మాలో గతంలో పనిచేసిన ఉద్యోగులు, ఇప్పుడు పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు ఆనాటి ప్రజాప్రతినిధి వెనుక ఉన్న ఉద్యోగులు, పలువురు ఖద్దర్ చొక్కాల గుట్టు కూడా రట్టు కానుంది.

## సమస్యల పరిష్కారానికై వీఆర్ఏలు నిరసన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీఆర్ఏలు సమస్యల పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు.మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు నిరసన తెలిపారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల నిలుపుకొని సమస్యల పరిష్కరించాలన్నారు. జీతాల పెంచాలని ప్రమోషన్లు ఇవ్వాలని సమస్యల పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఏలు నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నాగార్జున యేసయ్య సులోచన రజిని తదితరులు పాల్గొన్నారు.




## పచ్చవలో ఉపాధి పనులపై గ్రామసభలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2026 సంవత్సరాలకు సంబంధించి గ్రామాల్లో కొత్త పనులు గుర్తించడం కోసం గ్రామసభలు నిర్వహిస్తు న్నట్లు ఎనర్జీస్ ఏపీవో జోష్ణ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పచ్చవ గ్రామంలో గ్రామ సభలో పంచాయతీ సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చేసే పని ప్రజలకు ఉపయోగపడే విధముగా గ్రామాల పనులు గుర్తించి జాబ్ కార్డు లేని వాళ్ళకి జాబ్ కార్డు కల్పించడం పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం గురించి అవగాహన కల్పించారు. చేసే పనికి పేమెంట్ విషయాల్లో నిర్లక్ష్యం వహించకుండా వారి ఖాతాలో పడే విధముగా అధికారులు చొరవ తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి అశోక్, ఎనర్జీ ఎస్ఈసి కోటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ పాల్గొన్నారు.

# సామాజికవర్గం అభివృద్ధికి కృషి చేయాలి: మోపిదేవి





రేపల్లె, మేజర్‌న్యూస్: రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా సామాజిక వర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రముఖ పారిశ్రామి కవేత్త మోపిదేవి శ్రీనివాసరావు కోరారు. గురు వారం మండల పరిధిలోని అరవపల్లి గ్రామంలో కాపు సామాజిక వర్గ వనసమారాధన కార్యక్రమ ంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించి అనంతరం మోపిదేవి మాట్లాడు తూ కులమతాలకు అతీతంగా సమాజాభివృద్ధికి కాపు సామాజిక వర్గం తోడ్పాటు అందించాలన్నారు కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలలోని పేద ప్రజలకు చేరువ కావాలని తద్వారా రాజకీయ ఎదుగుదలకు పునాదులు వేసుకోవాలని సూచిం చారు. వైఎస్ఆర్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు మాట్లాడుతూ అందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటూ ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందేదుకు అడుగులు వేయాలని కోరారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు మట్లాడుతూ కుటుంబం సమాజం అభివృద్ధి ప్రధానమని విద్య ఉపాధి వ్యాపార వంటి రంగాల్లో రాణించాలన్నారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుడపాటి శ్రీనివాస రావు (జి.ఎస్) మాట్లాడుతూ ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా ప్రతి కుటుంబం తమ పిల్లలకు విద్య పట్ల ప్రాధాన్యతను కల్పించి ఉన్నత చదువులు చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సామాజిక వర్గ వివిధ రాజకీయ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన తాండ్ర

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ లోని కొత్తనందాయపాలెం, నల్లమోతువారిపాలెం గ్రామాల అభివృద్ధికై కర్లపాలెం మండల పరిషత్ లో ఆమోదింపబడిన నిధుల విడుదలకు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజును తన కార్యాలయంలో కలిసి నల్లమోతువారిపాలెం ప్రాదేశిక నియోజవర్గ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు కొత్త నందాయ పాలెం సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి కలసి అభ్యర్థించారు. ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ తన ప్రాదేశిక నియోజకవర్గంలోని నల్లమోతువారి పాలెం, కొత్త నందాయ పాలెం గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్ లో ఆమోదిం పబడిన నిధులు విడుదల కై తక్షణ చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజుకు భరోసా ఇచ్చారని ధన్యవాదాలు తెలియ చేశారు.



## కోటి సంతకాల సేకరణ

ఉలవపాడు మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదే శాలు మేరకు మాజీ శాసనసభ్యులు కందుకూరు నియో జకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యా దవ్ సూచనల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మండల వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఉలవపాడు నందు కోటి సంతకాల కార్యక్ర మం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై స్సార్సీపీ మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు,రాష్ట్ర నాయకులు వెలిచెర్ల ధనకోటి,జిల్లా నాయకులు అమ్మన బ్రోలు బ్రహ్మయ్య,జమ్ము మాదవ,వెలిచెర్ల చంద్రశేఖర్, నియోజకవర్గ నాయకులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భవన కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరు తూ గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కనిగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట భవన నిర్మాణ రంగ కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. ఈ సం దర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పీసీ కేశ వరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గతంలో మంజూరైన పథ కాల లబ్దిదా రులకు నిధులు విడుదల చేయాల ని కోరారు. ఉచిత ఇసుక హామీ అమలు చేయా లని,జిల్లాలో వాగు పరివాహక ప్రాంతాల నుండి ట్రాక్టర్ల ద్వారా ఎర్ర ఇసుక తీసుకొచ్చుకునేం దుకు అను మతి ఇవ్వాలన్నారు. అర్హులైన భవన నిర్మాణ కార్మికులను పథకాల లబ్దిదారులుగా ఎంపిక చేసేందుకు అర్జీలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కోసం వసూ లు చేసిన సెస్ ను కార్మికుల సంక్షేమానికే ఖర్చు పెట్టాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి పెన్షన్ 10000 రూపాయలు ఇవ్వాలని,భవన నిర్మాణకార్మికులందరికి గుర్తింపుకార్డులు ఇవ్వా లని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి నరేంద్ర, ఆర్ ఏడుకొండలు, వెంకటయ్య, మాలాద్రి, నరసింహ, రమణయ్య, ధనమ్మ, చిన్నమ్మి, రూపియ, వెంకటరమణ, సుజాత, లక్ష్మీదేవి, తులసమ్మ, ప్రమీల, కుమారి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్ జిల్లా జట్టుకు హైవెండ్ విద్యార్థులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపా లెంలోని హైవెండ్ హైస్కూల్ కు చెందిన ఇరువురు విద్యార్థులు పిట్టు భానుచంద్రారెడ్డి చుండూరు శర వాణిలు ఫెన్సింగ్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపిక అయ్యారని హైవెండ్ హైస్కూల్ డైరెక్టర్ పెదమల్లు చాందిని తెలిపారు. గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియమ్ లో ఈ నెల పద్దెనిమిదవ తేదీన జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫెన్సింగ్ పోటీలలో హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు హైవెండ్ స్కూల్ నుంచి నంగు తరుణ్కుమార్,నర్రావుల నందిని పుట్టా సాయి హర్షవర్ధన రెడ్డి నంగు అరుణకుమార్ రెడ్డి ఆట్ల దివ్యశ్రీ పిట్టు భానుచంద్రారెడ్డి చుండూరు శరవాణి పగడం కళ్యాణి రావి మణికంఠ చందు వివేక్ పఠాన్ హాసన్ ఖాన్ లు ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొని ఆడారన్నారు ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయిన భానుచంద్రారెడ్డి శరవాణిలు ఈ నెల 24,25,26 న కోనసీమ జిల్లా మోరి గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాల లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చాందిని తెలిపారు భానుచంద్రారెడ్డి శరవాణి పి ఈ టీ వీరశేఖర్ లను హైవెండ్ ప్రాంగణం లో అభినందించారు ఈ కార్యక్రమంలో ఎండి బొడ్డు సాయి మహేంద్ర బాబు చైర్మన్ ఉదయ చంద్ర రావు డైరెక్టర్స్ వెంకటజ్యోతి ఆంజనేయ ప్రసాద్ ఉపాధ్యాయులున్నారు.



## విజేతలకు బహుమతులు పంపిణీ


ఉలవపాడు, మేజర్‌న్యూస్: గ్రంథాలయ వారోత్స వాల ముగింపు వేడుకల్లో భాగంగా ఉలవపాడు శాఖ గ్రంథాల యంలో విద్యార్థులకు వారం రోజులు నిర్వహిం చిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు గంధ పాలకుడు దాసరి కోటేశ్వరరావు గురువారం బహుమతులు అందజేశారు. విద్యార్థులను గ్రంథాలయానికి పంపి సహకరి ంచిన సెయింట్ పీటర్స్ పాఠశాలయా జమాన్యం రత్నకు మార్,డేవిడ్ కు గ్రంథపాలకుడు అభి నందనలు తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: శాఖా గ్రంథాలయం పెద్దారవీడు నందు తేదీ 20 11 2025న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ముగింపు సభ స్థానిక శాఖ గ్రంథాలయం నందు మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దారవీడు గ్రామ సర్పంచి దుగ్యం చెన్నమ్మ మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు జిల్లా పరిషత్ హై స్కూల్ తెలుగు టీచర్స్ శ్రీనివాసులు లింగయ్య కసురుపేట స్కూల్ టీచర్స్ పద్మావతి ఝాన్సీ మరొక ముఖ్య అతిథిగా జెన్కో ఎలక్ట్రిసిటీ బోర్డులో పనిచేస్తున్న ఇంజనీర్ బాల అంకిరెడ్డి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు డి రామిరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలియజేశారు అనంతరం పిల్లలు పద్యాలు పాటలు కవితలు చెప్పడం జరిగినది గ్రామ పెద్దలు పాల్గొన్నారు ఇందులో 70 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం అక్కాయి పాలెం పంచాయతీ పరిధిలోని మన్నం అపార్ట్మెంట్ సమీపంలో జాతీయ రహదారి వద్ద గురు వారం రెండు బైకులు ఢీకొన్నాయి. ముందు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని అదుపుతప్పి వెనుక వస్తున్న మరొక ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. దింతో ఓ ద్విచక్రవాహనం అదుపుతప్పి హైవే రహదారి ప్రక్కన గల పంట కాల్వలోకి దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదంలో రెండు బైక్ లపై ప్రయాణిస్తున్న నలుగురు విద్యార్థులకు తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు గాయలపాలైన విద్యార్థులకు చికిత్స చేశారు. వేటపాలెం మండలంలోని ప్రైవేట్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఫైనలియర్ ఎగ్జామ్స్ ముగించుకొని తిరిగి వారి వారి ఇళ్లకు వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేపట్టారు.



## చెత్త నుంచి సంపద కేంద్రం పరిశీలన

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం పంచాయతీ పరిధిలోని పోలేరమ్మ కాలనీ సమీపంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్య నిర్వాహణాధికారి పి. బాలమ్మ బుధవారం పరిశీలించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు ఈ కేంద్రాలను సమ ర్థవంతంగా వినియోగించాలని ఆమె సూచించారు. ఎంపిడిఓ కె. ధనలక్ష్మి, సర్పంచ్ రాయని అత్మరావు, ఏవో పూర్ణచంద్ర రావు, పంచాయతీ కార్యదర్శి కె. అంజయ్య పాల్గొన్నారు.

## విజన్ బిల్డింగ్‌పై ముగిసిన శిక్షణ తరగతులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిషత్ సమావేశ హాల్ నందు జరిగిన మూడవరోజు విజన్ బిల్డింగ్ పై శిక్షణా కార్యక్రమాన్ని జాతఈలాది ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమ లో రిసోర్స్ పర్సన్ గా స్థానిక ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ వ్యవహ రించి ఈ క్రింది అంశాలపై పార్టిసిపేటెడ్ మెథడ్లో ఎమ్మెస్ ఈసీ సభ్యులను నాలుగు టీమ్ లుగా చేసి పూర్తి స్థాయిలో అవగాహన కల్పిం చటం జరిగింది.అంశాలు ఆరోగ్యం విద్య, వ్యవసాయం సామాజిక భద్రత, ప్రవర్తనలో మార్పు, ఆస్తుల సృష్టి, సుస్థిరజీవనోపాదులు, సామర్థ్యల పెంపు ఈ 8 అంశాలపై ఒక ఆదర్శవంతమైన గ్రామానికి ఉండవలసిన మౌలిక సదుపాయాలు మరియు కావాల్సిన నిధులు ఏ ఏ శాఖల ద్వారా ఏవిధంగా సమా కూర్చు కోవాలో వివరించడం జరిగింది. కార్యక్ర మంలో కోశాధికారి కట్టా జ్యోతి,సిసి లు హానో క్,రజిని కుమారి,నరేంద్ర, ఎఫ్ పి ఓ అధ్యక్షు రాలు ఝాన్సీ,అకౌంటెంట్ శిరీష,ఎమ్మెస్ ఈసీ సభ్యులు యానిమేటర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన పి.ఆర్.సి.డి.ఏ ఐఆర్ ఏపీజీఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేసి ఉద్యోగులను ఆదుకోవాలని ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షులు కే రోశయ్య గురువారం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎస్సీ, ఎస్టీలపై దాడులకు తక్షణమే స్పందించాలి

## కమిటీ సమావేశంలో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల



ఎస్సీ, ఎస్టీలపై దాడులు, నేరాలు జరిగితే యంత్రాంగం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం జిల్లా స్థాయి పర్యవేక్షణ, నిఘా కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు అత్యాచార నిరోధక చట్టం రక్షణ వలయంగా ఉందని అన్నారు. చట్టం పక్కాగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న ఎస్సీ, ఎస్టీల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంఘటనలు జరిగితే బాధితులైన వారికి న్యాయం చేయాల్సి ఉందన్నారు. జీవో 95 ఆధారంగా బాధితులకు తక్షణమే సహాయక చర్యలు అందించాలన్నారు. పరిహారం, ఉద్యోగం కల్పించడం చట్టం నిబంధనలో ఉందన్నారు. గడిచిన రెండేళ్లలో 152 కేసులలో బాధితులకు రూ.1.44 కోట్లు చెల్లించమన్నారు. 29 కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. మరో 265 కేసులు కోర్టు పరిధిలోనే పెండింగ్ లో ఉందన్నారు. గడిచిన మూడు నెలలలో మూడు కేసుల వారు రాజీపడగా, ఒక కేసులో ముద్దాయిలకు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందన్నారు. బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆ కేసులలో బాధితులు ఉద్యోగానికి అర్హులైతే వారి వివరాలను తక్షణమే సిద్ధం చేయాలన్నారు. ఇప్పటివరకు నమోదైన కేసులు వివరాలన్నీ గూగుల్ షీట్లో పొందుపరచాలని సూచించారు. పోలీసుల దర్యాప్తులో జాప్యం ఉండరాదన్నారు. బాధితులైన వారికి తక్షణమే న్యాయం చేయడం చట్టం బాధ్యతగా ఆయన వివరించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, కమిటీ కన్వీనర్ రాజదిబోరా, కమిటీ సభ్యులు బి పోతురాజు, భగవాన్ దాస్, వెంకటప్రసాద్, ఆల్ ఫ్రెడ్ రాజ్ సువి సాల్మన్, డి ఇమ్మానియేల్, యు సుధాకర్, వాటిలోని ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జెసి గోపాలకృష్ణ

## పేద వితంతువుకు ఇంటిపట్టా అందజేత - పెన్షన్ కూడా వచ్చేలా చర్యలు

## జెసి ఆదేశాలతో బియ్యం, నిత్యావసరాలు అందజేత - కృతజ్ఞతలు తెలిపిన పేద మహిళ




దర్శి, మేజర్‌న్యూస్: ఆమె పేరు మాలపాటి స్వప్న. దర్శి మండలంలోని తూర్పువీరాయపాలెం గ్రామ నివాసి. ఇద్దరు బిడ్డల తల్లి. పెళ్లయిన ఐదేళ్లకే భర్తను కోల్పోయింది. జీవనాధారం లేని తనకు ఉపాధి మార్గం చూపించి ఆదుకోవాలని ఈనెల 17న ప్రకాశం భవనంలో జరిగిన గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణకు అర్జీ ఇచ్చి వేడుకుంది. ఆమె పరిస్థితిని ఆలకించిన జాయింట్ కలెక్టర్ హృదయం ద్రవించింది. అన్ని విధాలా ఆదుకుంటామని ఆమెకు భరోసా ఇచ్చారు. జెసి ఆదేశాల మేరకు అదే రోజున దర్శి తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఇతర రెవెన్యూ అధికారులు ఆమెకు 25 కేజీల బియ్యం, రెండు కేజీల కందిపప్పు, రెండు కేజీల వంటనూనె, కొంత ఆర్థిక సహాయం అందించారు. ఇచ్చిన హామీ మేరకు గురువారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో బాధిత మహిళలకు జాయింట్ కలెక్టర్ ఇంటి పట్టాను సైతం అందించారు. ఇల్లు కూడా మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. వితంతు పెన్షన్ కూడా మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మరింత ఆర్థిక సాధికారత సాధించేలా జోనోపాధి కోసం నైపుణ్యఅభివృద్ధి శాఖ ద్వారా శిక్షణ కూడా ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జీవనాధారం కోల్పోయిన తనకు ప్రభుత్వం తరఫున అండగా నిలిచినందుకు జాయింట్ కలెక్టరుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# చిన్నకండ్లేరు చెరువు లీకేజీతో రైతుల్లో ఆందోళన


## చెరువు లీకేజీపై రైతు సంఘం పరిశీలన

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండలం పరిధిలో ని టీ5 కాలువ భాగమైన చిన్న కండ్లేరు చెరువు వద్ద గత కొన్ని రోజులనుంచి కొనసాగుతున్న లీకేజీ సమస్యపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి బృందం గురువారం చెరువు పరిశీలన నిర్వహించింది. చెరువు ఎడమ కాలువలో తూములు కట్టేసి నీటి ప్రవాహం ఆగిపోవడం, అక్కడి నుంచి పెద్దఎత్తున లీకేజీ రావడం స్థానిక రైతుల్లో భయాందోళనలకు కారణమ వుతోంది. ఈ సంద ర్భంగా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదారేళ్లుగా ఈ సమస్య కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వా లు మారినా, అధికారులు మారినా సమస్యపై శాశ్వత పరిష్కారం రాలేదు. చెరువులో నీరు చేరిన ప్రతిసారీ అదే పరిస్థితి పునరావృత మవుతోంది. కొన్ని రోజులనుంచి నిరంతరంగా నీరు బయటకు పోతుండటంతో కట్ట బలహీనపడే ప్రమాదం ఉంది. కింది గ్రామాల భద్రతకే ముప్పు ఏర్పడే పరిస్థితి కనిపిస్తోందని తెలిపారు. అలాగే, ఈ లీకేజీ కారణంగా దాదాపు ఇరవై ఐదు వేల ఎకరాల సాగు భూములు, అలాగే పుల్లలచెరువు పరిసర గ్రామాలకు భూగర్భ జలాలు వచ్చే పరిస్థితి కూడా దెబ్బ తింటోందని ఆయన పేర్కొన్నారు. రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవుండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతి కరుణించి నిండుకుండగా నింపుకున్న చిన్న కండ్లేరు చెరువు ప్రస్తుతం దాదాపు రెండు అడుగుల నీటిని కోల్పో యింది. కట్టపై చెట్లు పెరిగి నడవలేనంత దుస్థితి ఉందన్నారు. ఈ విషయం ఫోన్ ద్వారా ఇరిగే షన్ ఎస్ఈ కు తెలియజేయగా, 1.40 కోట్లు విలువైన ప్రతిపాదన ప్రభుత్వానికి పంపినట్లు, అదనంగా ఎస్‌డిఎం కింద 20 లక్షలు మంజూరయ్యేలా చర్యలు జరుగుతున్నట్లు సమాచారం అందినట్లు చెప్పారు.



# మహిళా మార్ట్ దివాళా!!

మొదటి పేజీ తరువాయి అధికారిగా ప్రభుత్వం నియమించింది. గతంలో ఓసారి విచారణ నిర్వహించిన విచారణ అధికారి, తాజాగా గురువారం మరోసారి మహిళా మార్ట్‌కు వచ్చి విచారణ చేపట్టారు. ఈ విచారణలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. విచారణ అధికారి విచారణ తుది దశకు చేరడంతో రెండు, మూడు రోజుల్లో నివేదిక మెప్మా మిషన్ డైరెక్టర్‌కు చేరనున్నట్లు సమాచారం.



ఒంగోలులోని మహిళా మార్ట్ భవనం

### ఉద్యోగుల్లో అలజడి

మహిళా మార్ట్‌పై విచారణ లోతుగా జరిగిందని సమాచారం. మార్ట్ ప్రారంభం నాటి నుంచి ఒంగోలు నగరం కేంద్రంగా మెప్మాలో పనిచేసిన ఉద్యోగులు, నాటి సిటి మిషన్ మేనేజర్, కమ్యూనిటి ఆర్గనైజర్లు, పలువురు రిసోర్సు పర్సన్‌లను విచారణ అధికారి బృందం విచారించింది. ఈసందర్భంగా ఆనాడు వస్తువులు కొనుగోళ్లు, అందుకు సంబంధించిన బిల్లులన్నింటిని సేకరించారని తెలిసింది. బిల్లుల్లో భారీ వ్యత్యాసాలు ఉండటంతో ఆనాడు పనిచేసిన ఉద్యోగులలో అలజడి కనిపిస్తోంది. మహిళా మార్ట్ నష్టాలలోకి వెళ్లడానికి కారకులెవరనే విషయాలను కూడా విచారణా నివేదికలో పొందుపరిచే అవకాశాలు ఉన్నందున పలువురు ఉద్యోగులపై వేటు పడే అవకాశం కనిపిస్తోంది.

### కొను'గోల్‌మాల్'

మహిళా మార్ట్‌కు అవసరమైన వస్తువులు గతంలో గుంటూరులోని వాల్ మార్ట్ నుంచి కొనుగోలు చేశారు. స్థానికంగా సూపర్‌బజార్‌లున్నా వాటిని కాదని పక్క జిల్లాకు వెళ్లి వస్తువులు కొనుగోలు చేశారు. ఈక్రమంలో వస్తువుల కొనుగోళ్ల విషయంలో ఉద్యోగులు అవినీతికి పాల్పడ్డారనే చర్చ జరుగుతోంది. బియ్యం, కందిపప్పు ఇతర సరుకులు మిల్లుల నుంచి కొనుగోలు చేసే దగ్గర కూడా అవినీతి జరిగినట్లు సమాచారం. సరుకుల కొనుగోల్లు, డిపాజిట్‌ల విషయంలో గోల్‌మాల్ చేసి మార్ట్ డబ్బును ఉద్యోగులు దోచేశారని విచారణలో తేలినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

### నమ్మకాన్ని ముంచేశారు!

మహిళా మార్ట్ అనేది గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైంది. ఈ మార్ట్ ఏర్పాటుకు నగరంలోని 4,500 స్వయం సహాయక సంఘాలలో ఉన్న సభ్యుల నుంచి డబ్బు వసూలు చేశారు. ఒక్కో సభ్యురాలు రూ.150 చొప్పున మార్ట్ ఏర్పాటుకు పెట్టుబడి పెట్టారు. ఈ డబ్బులు విలువ రూ.52 లక్షలు. ఇక ఆనాటి ఎమ్మెల్యే, ఎంపీ, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు కొంత సొమ్మును సమకూర్చారు. అంతా కలిపి సుమారు రూ.70 లక్షలతో మార్ట్ ప్రారంభమైంది. తక్కువ ధరలకు ప్రజలకు నిత్యావసర సరుకులు అందించాలనేది మార్ట్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం. తమకు కూడా తక్కువ ధరలకు సరుకులు వస్తాయన్న నమ్మకంతో మార్ట్‌లో పెట్టుబడి పెట్టిన సుమారు 50 వేల మంది మహిళల నమ్మకాన్ని మెప్మా ఉద్యోగులు నట్టేట ముంచుతూ మార్ట్‌ను దివాళ తీయించారు. అంతిమంగా మెప్మా ఉద్యోగుల అవినీతికి మహిళా మార్ట్ బలైంది. ఈపరిస్థితికి కారకులెవరనే విషయాలు వెలుగుచూడాల్సిన అవసరం ఉంది. మార్ట్ ద్వారా వస్తువుల అమ్మకాలలో వచ్చిన లాభాలను స్వయం సహాయక సంఘాలలో సభ్యులకు పంచుతామని మార్ట్ ప్రారంభంలో అధికారులు చెప్పారు. లాభాలు మాట పక్కన పెడితే ఇప్పుడు ఆమార్ట్ నష్టాలలోకి వెళ్లడం స్వయం సహాయక సంఘాల సభ్యులలోనూ పెద్ద ఎత్తున చర్చకు కారణమైంది.

### నష్టాలెందుకొచ్చాయి?

మహిళా మార్ట్ నిర్వహణకు నాలుగైదు రకాల కమిటీలు ఉన్నాయి. వస్తువుల కొనుగోలు కమిటి, అమ్మకాల కమిటి, పర్యవేక్షణ కమిటి ఇలా నాలుగైదు రకాల కమిటీల పర్యవేక్షణలో మార్ట్ నిర్వహణ ఉండేది. ఈ కమిటిల పర్యవేక్షణలోనే మార్ట్ వ్యవహారాలు ఉండాలి. ఉద్యోగులు వారికి కేవలం సలహాదారులుగా మాత్రమే వ్యవహరించాలి. అయితే కమిటి సభ్యులను కాదని ఉద్యోగులు అవినీతికి పాల్పడటంతో కొంతమంది కమిటి సభ్యులు కూడా అవినీతి ఉద్యోగులకు సహకరించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రూ.70లక్షల వ్యయంతో ప్రారంభమైన మహిళా మార్ట్‌లో నేడు సుమారు రూ.6.50లక్షల విలువైన సరుకులు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు తెలిసింది. మార్ట్‌లోని వస్తువుల అమ్మకాలలో మిగులు, ఇతర డిపాజిట్లు మీద కూడా విచారణ అధికారులు సమగ్రంగా సమాచారం సేకరించినట్లు తెలిసింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పనిచేసిన ఉద్యోగుల హయాంలో ఏమేర అవినీతి జరిగింది.. మార్ట్ నష్టాలలోకి వెళ్లడంలో ఇప్పుడున్న అధికారుల పాత్ర ఏమేరకు ఉందనే విషయాలను విచారణ అధికారులు అడిగి తెలుసుకున్నారని సమాచారం. మార్ట్ ముసుగులో మోసాలకు పాల్పడిందెవరనే విషయాలు బయటకు రావాలంటే విచారణ అధికారులు ప్రభుత్వానికి అందజేసే నివేదికే ఆధారం కానుంది. అస్సలు మహిళా మార్ట్‌ను ముంచిందెవరో.. తేలాలంటే వేచి చూడాల్సి ఉంది.

# వర్క్ అవుట్ సోర్సింగ్ ప్రతిపాదనలు వెనక్కు తీసుకోవాలి: సిఐటియు



చీరాల, మేజర్‌న్యూస్: వర్క్ అవుట్‌సోర్సింగ్ పేరిట మున్సిపల్ కార్మికులపై మళ్లీ ప్రవేటీకరణ ముప్పు ఎత్తిపోతలవుతున్న నేపథ్యంలో అన్ని మున్సిపల్ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటానికి సిద్ధమవాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ఉమా మహేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. నెల్లూరు మున్సిపల్ పరిధిలో వర్క్ అవుట్‌సోర్సింగ్ అమలుపై ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను కార్మికుల ఐక్య పోరాటం తిప్పికొట్టిందని ఆయన గుర్తుచేశారు. గతంలో 2014-19లో టిడిపి ప్రభుత్వం జీఓ 279 ద్వారా కార్మికులను మున్సిపాలిటీల నుండి గెంటివేయాలని చూసినప్పుడు నాలుగున్నరేళ్లు నిరంతర పోరాటం చేశామని, ఆ పోరులో ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయి, వందలాది మందికి లాఠీ దెబ్బలు తగిలాయని 250 మందికి పైగా జైలు పాలయ్యారని తెలిపారు. ఆ సమయంలో ఆరు నెలల్లో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం వర్క్ అవుట్ సోర్సింగ్‌ను ఉపసంహరించుకోవడానికి కార్మికుల పోరాటమే కారణమైందని అన్నారు. ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తికాకముందే అదే విధానాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తోందని నెల్లూరులో ప్రభుత్వ అణచివేతను ఎదుర్కొని కార్మికులు టెండర్లను అడ్డుకున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సంఘీభావ ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెన్సీ, పీఆర్‌సీ జీతాలు, గ్రాట్యుటీ చెల్లింపులు, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు, సంక్షేమ పథకాల అమలు వంటి ప్రధాన డిమాండ్ల కోసం కూడా సీఐటీయూ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. గతంలో సీఐటీయూ ఒంటరిగానే పోరాడి రూ.21000 నుండి 24500 వరకు జీతాలను అమలు చేయించగలిగి ఒదన్నారు. 2026 జనవరి 4న విశాఖ పట్టణంలో జరగనున్న సీఐటీ యూ అఖిల భారత మహాసభల ర్యాలీ, బహిరంగ సభను ఘన విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. వసంతరావు, ఎన్. బాబురావు, మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గుంటగాని ఇమ్మాన్యుయేల్, యెండ్లూరి సింగయ్య, నూతలపాటి రాజు, కోటేశ్వరమ్మ, మరియమ్మ, నాగరాజు, రాజేశ్వరి, ఏశోద, దానమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ నివారణ... మనందరి బాధ్యత

అద్దంకి, మేజర్‌న్యూస్: అందరూ బాధ్యతగా ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని కాకాని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గాజులపాలెం ఆరోగ్య ప్రాథమిక కేంద్రం, గుర కాయ పాలెం పాఠశాలలను ఆయన గురువారం సందర్శించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వాడొద్దని వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ అవగాహన కార్యక్రమం గురించి వివరించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం ప్రాంతాన్ని పరిశీలించి మెడికల్ ఇతర వ్యర్థపదార్థాలను ప్రత్యేక సంచులలో భద్రపరిచి మునిసిపల్ సిబ్బందికి ఇవ్వాలన్నారు. వ్యర్థ పదార్థాలు నిల్వ ఉన్నచోట సానిటరీ చేయించుకోవాలని సిబ్బందికి సూచించారు.



## గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. గ్రంథపాలకుడు అలహరి ముహన లక్ష్మీ నరశింహచార్యాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి బి.అజయ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానం పెంచుకోవాలని ఆయన సూచించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ జాతీయ వారోత్సవాలు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో బాయ్స్ హై స్కూల్ రహదారిలోని గ్రంథాలయం లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిన్నటి తోముగిసాయి. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు పాల్గొన్నారు. చీరాల గ్రంథాలయ శాఖ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. తదుపరి మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు చేతుల మీదగా సాంగీక ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికేట్ మరియు మూమెంటోలను అందజేశారు.. చైర్మన్ మించాల సాంబాశివరావు గ్రంథాలయం పాఠ్య పుస్తకాలకు 5116 రూపాయల విరాళం ను గ్రంథాలయం నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో బత్తుల బ్రహ్మారెడ్డి, హైమా హాస్పిటల్ డాక్టర్ గుంటుపల్లి సుబ్బా రావు, వలివేటి మురళీ కృష్ణా ,మునిరుల్లా ఖాన్ ,బీరం సుందరావు , కోడూరి ఏకంబరేశ్వర బాబు, యారాసు హేమసుం దరావు , సత్రం మల్లేశ్వరావు,తెలంగతోటి శ్యా ముల్, అందె మురళీ ప్రసాద్, వదలి రాధాకృష్ణ మూర్తి,హరి ప్రసాద్ గారు,గ్రంథాలయం పాలకులు అంగళ కుడిటి ప్రసాద్ , గ్రంథాలయ సభ్యులు, విద్యా ర్థులు, ప్రాధనోపాధ్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆయకట్టుకు సాగునీరు అందిద్దాం



రేపల్లె , మేజర్‌న్యూస్: ప్రతి రైతు ఆర్థికంగా స్థిరపడేందుకు తాను చేస్తున్న వ్యవసాయం నీరు లేక ఇబ్బందులు పడకూడదని అధికారులతో కలిసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిద్దామని కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు సూచించారు. గురువారం రేపల్లె డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నీటి వినియోగదారుల సంఘం నాయకులు అధికారులతో ఆయన మాట్లాడుతూ చివరి భూములు వరకు కూడా సాగునీరు అందించేందుకు అధికారులతో కలిసి నాయకులు కృషి చేయాలని కోరారు. నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ మాట్లాడుతూ గ్రామాలలోని వాగులు స్మశానాలు మెట్ట పొలాలు బోర్లు ద్వారా నీటి సరఫరా ఆయకట్టు వివరాలను సమగ్రంగా తెలుసుకొని భూగర్భ జలాలను పెంచేందుకు నీటి వినియోగదారుల సంఘం భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. భూగర్భ జలాలను సురక్షిత పద్ధతిలో ప్రోత్సహిస్తూ అందరికీ నీరు అందుబాటులోకి వచ్చే విధంగా నీటి వినిమయం పంటలకు నీటి సంఘాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. నీటి వినియోగదారుల సంఘాల బాధ్యతలను పునర్వించబడి రాష్ట్ర జలవనరుల యొక్క స్థిరమైన సమగ్రమైన సమానమైన నిర్వహణను నిర్ధారించి ఆంధ్రప్రదేశ్ ను కరువు ప్రూఫ్ రాష్ట్రంగా మార్చే అంశం ప్రతి ఒక్కరికి గుర్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దీనదయాళ్, నీటి సంఘాల అధ్యక్షులు సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో స్థానిక 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జరిగిన శాఖ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిసినవి. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆట పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల, మండల ప్రాథమిక పాఠశాల, శ్రీ సాయి వికాస్ స్కూలు, శ్రీ కృష్ణ అప్పర్ ప్రైమర్ స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన పోటీ, కుర్చీల ఆట, డ్రాయింగ్, స్కిప్పింగ్, తదితర పోటీలు నిర్వహించి గ్రంథపాలకుడు భాస్కర రావు ఆధ్వర్యంలో ముగింపు సభ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథిగా మండలం విద్యాధికారీ దాసు ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాలు చదివి చాలా మంది ఉన్నత శిఖరాలు చేరుకున్నారని మీరు కూడా వారి అంత మంచి స్థాయిలో ఉండాలని తెలియ చేశారు. తదుపరి ఈ వారోత్సవాలు సందర్భంగా వివిధ రకాల పోటీ లలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు యంఇఓ చేతులు మీదుగా బహుమతులు అందచేశారు. విద్యార్థిని, విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఉమాపతి, వెంకటేశ్వరరెడ్డి, మేరీ, సుబ్బమ్మ, ధనలక్ష్మి, రజిత, అనిత, కేరళ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు సూచించారు,58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం గురువారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు అవసరమైనటువంటి అనేక రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు, అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నతన సాధించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు,పంచాయితీ ఇంచార్జ్ కార్యదర్శి నవరాణి,గ్రంథాలయ అధికారి కంచర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యార్థులు విజ్ఞానము పెంపొందించుకోవటానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని కర్లపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి .విజయశ్రీ అన్నారు. కర్లపాలెం శాఖ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని చక్కగా ఉపయోగించుకోవాలన్నారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రామ్మోహన్ రావు, లైబ్రరీన్ బి. రమణమ్మ, గ్రామ పెద్దలు బాపిరాజు, చిట్టి రాజు, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పోలీసు రావు, సుబ్బారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మధ్యాహ్నా భోజన పథకం తనిఖీ

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని వెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం డొక్కా సీతమ్మ మధ్యాహ్నా భోజన పథకాన్ని జిల్లా విద్యాశాఖ ఎడిపివిడి వరప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా వంటగది, పరిసర ప్రాంతాలు, స్టోర్ రూమ్ బాలుర, బాలికల టాయిలెట్స్, త్రాగునీరు వాషింగ్ పాయింట్, స్కూలు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అలాగే గుడ్లు, చిక్కిలు, రాగి పిండి, బియ్యం నూనె, బెల్లం వస్తువును కూడా రికార్డులతో సరి పోలుస్తూ పరిశీలించారు. అలాగే మధ్యాహ్నా భోజనం పిల్లలకు వడ్డిస్తూ పిల్లలతో కలిసి భోజనము ను తిన్నారు. భోజనం చాలా రుచికరంగా ఉంది అని వంట వారిని అభినందించారు. అలాగే హెచ్ఎంని అభినందించారు. ఈ పరిశీలనలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నా భోజనం ఇన్ఛార్జ్ వి.వీరయ్య, అలాగే కొండేపి మండలం ఎంఈఓ 2 పి.రామారావు, హెచ్ఎం డి.భారతి, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం కే.మాల్యాద్రి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి విద్యార్థి అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి





రేపల్లె, మేజర్‌న్యూస్: చదువుకోవడానికి వసతులు లేని రోజులలో ఎంతో కష్టపడి అత్యధిక డిగ్రీలు డాక్టరేట్ లు సాధించి భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని విశ్వేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి. కిషోర్ సూచించారు. గురువారం మండలం పరిధి లోని బాలల స్నేహ గ్రామాలు అయిన కారుమూరు, పెనుమూడి, చోడయపాలెం, విశ్వేశ్వరం, పిరట్లంక, తుమ్మల, నల్లూరిపాలెం పోటుమెరక ఆయా గ్రామపంచాయతీల యందు గ్రామ బాలల రక్షణ కమిటీ బాలల పంచాయతీ అధ్యక్షతన చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఅంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ బాలల హక్కుల దినోత్సవం ఎంతో ఘనమైన రోజు అని బాలలకు హక్కులు ఐక్యరాజ్యసమితి కల్పించిందని వారికి అన్ని విధాల హక్కులు వర్తింప చేస్తే భవిష్యత్తు తరాలకు మనం మంచి జీవితం ఇచ్చిన వాళ్ళము అవుతాము అని చెప్పారు. అలాగే డాక్టరేట్ పట్టా పొందిన బి.ఆర్ అంబేద్కర్ అప్పట్లో ఎంతో కష్టపడి చదువుకోవడం వల్లనే సమాజంలో మంచి గుర్తింపు ఉందని కాబట్టి బాలలకు మంచి మార్గం సూచించాల్సిన బాధ్యత సమాజంలో నివసిస్తున్న ప్రతి పౌరుడు పై ఉందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో డ్వాక్రా యానిమేటర్లు, అంగన్వాడి వర్కర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు. చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ క్లస్టర్ ఫీల్డ్ కోఆర్డినేటర్ రత్నా ఏంజెల్ ఝాన్సి క్రియేటివ్ లెర్నింగ్ సెంటర్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



## గోవాడ గ్రామంలో 'పొలంబడి'

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని గోవాడ గ్రామంలో పొలంబడి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ వెంకటకృష్ణ మాట్లాడుతూ పురుగుమందుల విష ప్రభావం మానవ శరీరం పై పడకుండా చూసుకోవాలన్నారు. పురుగుమందులు పిచికారీ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే పురుగుమందు శరీరం పై పడటం వలన చర్మ సంబంధిత వ్యాధులు, కళ్ళు, ముక్కు, నోటి ద్వారా మందు లోపలకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మనం సాగు చేయు పంటలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని , అనవసరం గా రసాయనిక ఎరువులు మరియు పురుగుమందులు వాడటం వలన సాగు ఖర్చులు పెరగడమే కాకుండా రసాయనిక అవశేషాలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన మన ఆరోగ్యం కూడా దెబ్బ తింటుంది అని తెలిపారు. కార్యక్రమం లో గ్రామ ఉద్యాన సహాయకురాలు శ్రీ లక్ష్మీ, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, నరిశెట్టి రమేష్ బాబు, మాకినేని ఏడుకొండలు నరిశెట్టి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## సినీ ఫక్కీలో దోపిడీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: సినీ ఫక్కీలో దోపిడీ జరిగిన సంఘటన కర్లపాలెం జాతీయ రహదారి యాక్షన్ టవర్స్ సమీపంలో చోటుచేసుకుంది. ఛందోలు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కర్లపాలెం ఎంవిరాజుపాలెంలోని తన కూతురు ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణం వేళలో చీటి డబ్బులు ఛందోలులో ఇవ్వమని 8000 తన కూతురు ఇచ్చింది.ఆ డబ్బులు తీసుకొని జేబులో పెట్టుకొని టీవీస్ మోపెడ్ పై వెల్లుచుండగా యాక్షన్ టవర్స్ వద్దకు వెళ్ళగానే ఈరోజు మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని ఇరువురు వ్యక్తులు మేము గంజాయి సప్లై చేసే వారిని పట్టుకునే పోలీసులమని బండి ఆపారు.బండి కాగితాలు ఎవని తనిఖీలు నిర్వహించారు. జేబులో ఉన్న 8 వేలలో కొంత సొమ్ము తీసుకొని కొంత జేబులో పెట్టి మీ దగ్గర గంజాయి లేదని పంపించి వేశారు.ఆయన ఇంటికి వెళ్లి జేబులోని డబ్బులు చూసుకోగా 4 వేల పైబడి తీసుకున్నట్లు గ్రహించి కర్లపాలెం పోలీసులను బాధితులు ఆశ్రయించారు. ఎస్ ఐ రవీంద్ర సంఘటన స్థలాన్ని పరిశీలించి సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకించండి: గాదె

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన లభిస్తోందని పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదనరెడ్డి తెలిపారు. చిన్నగంజాం గ్రామంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల కోసం గత ప్రభుత్వంలో 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసి, అందులో 7 పూర్తి చేశామని తెలిపారు. ప్రజా సంపదను ప్రైవేటీకరించనీయకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మున్నం వెంకటనాగేశ్వరరెడ్డి,వైస్ ఎంపిపి కాటుకురి బాబురావు, మండల ఉపాధ్యక్షులు మేడికొండ సునీల్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లాటి ఏడుకొండలు, మార్కాపురం వెంకటరామారావు,గుమ్మడి ఉమాశంకర్ రెడ్డి,ఆసోది సూర్యానారాయణ రెడ్డి, పఠాన్ సైదా, షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద రైతుల ఆందోళన



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని మర్రివేముల గ్రామంలో రైతులు గురువారం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టి తమ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామంలోని పెద్ద సంఖ్యలో రైతులు సబ్‌స్టేషన్‌కు చేరుకుని అధికారుల నిర్లక్ష్యంపై నినాదాలు చేశారు.రైతులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయం అడ్డంకులు లేకుండా సాగడానికి పగటి పూట 9 గంటల విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి రైతు విద్యుత్ లేక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ, మర్రివేముల గ్రామంలో మాత్రం అధికారులు ఈ నిర్ణయాలను అమలు చేయడం లేదని రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు.రైతులకు 9 గంటల బదులుగా కేవలం 2 గంటలపాటు మాత్రమే విద్యుత్ అందుతున్నందున బోర్లు నడవక పంటలు ఎండిపోతున్నాయి. అధికారులు కారణం అడిగితే మా దగ్గర పవర్ ట్రాన్స్ఫార్మర్లు లేవు అని సాకులు చెబుతున్నారని రైతులు ఆరోపించారు. పంటకాలంలో సరైన సమయంలో నీటి సదుపాయం లేకపోతే పొలాలు ఎండిపోయి భారీ నష్టాలు తప్పవు. ప్రస్తుత పరిస్థితి కొనసాగితే పంటలను కాపాడటం అసాధ్యం అని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి, అలాగే ఉన్నత విద్యుత్ అధికారులను వేడుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పూర్తి 9 గంటల కరెంట్ సరఫరా అందే వరకు తమ పోరాటం కొనసాగుతుందని రైతులు హెచ్చరించారు.



## ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉలవపాడ లోని మన గ్రోమోర్ సెంటర్, కరేడు గ్రామం లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి డి.విజయ కుమార్ గురువారం తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా కొన్ని ఎరువుల శాంపిళ్లను తీసుకొని నాణ్యతా ప్రమాణాల నిర్ధా రణ కొరకు ప్రయోగశాలకు పంపించారు.ప్రభుత్వం వా రు ధ్రువీకరించిన కంపెనీలకు సంబందించిన ఎరువులను మాత్రమే దుకాణాల నుండి రైతులకు అందించాలని,గుర్తింపు లేని కంపెనీల ఎరువులు, పురుగుమందులు విక్రయాలు జరిపినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వ్యాపారస్థులను ఆయన హెచ్చరించారు.

## వీఆర్‌ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వీఆర్‌ఏలకు పేస్కేలు అమలు చేయాలని అర్హులకు వీఆర్‌ఓగా ప్రమోషన్ ఇవ్వాలని నామినేలుగా పనిచేస్తున్న వారిని ఈ ఆర్యలుగా నియమించాలని అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ధర్నాలో భాగంగా గురువారం వెలిగండ్ల మండల తాసిల్దార్ ఎం.వాసుకి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం ఇచ్చారు. అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చాక జీతాలు పెరుగుతాయని, ప్రమోషన్లు అమలు చేస్తారని, వీఆర్‌ఏలు ఆశించారని, కానీ గత 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఈఆర్‌ఏల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కరించలేదని వారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి వీరబోయిన అంకయ్య, మండల కమిటీ సభ్యులు ఈర్ల పోలయ్య పాల్గొన్నారు.




## 'పొలం పిలుస్తుంది'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నదోర్నాల, చిన్నగుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగు చేసిన మినుము, మిరప పంటలను సందర్శించి తగు సలహాలు, సూచనలు చేశారు. విఏఏ పార్వతి బాయి, విహెచ్ఎ శిరీష, ఏపీ సీఎం ఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక గ్రంథాలయ వార్షికోస్తాలు ముగింపు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20వ తేది వరకు మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు వివిధపోటీలు చిత్రలేఖనం, వ్యాసరచన, ముగ్గులపోటీలు, క్విజ్ పోటీ, పాటల పోటీలు, మ్యూజికల్ చైర్స్, ఆటలు, స్కిప్పింగ్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సుమారుగా 95 మంది బహుమతులను పొందడం జరిగినది. ఈరోజు ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథులుగా తర్లుపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు ముతోజు సుధాకర్, చెన్నారెడ్డిపల్లి, ప్రధానోపాధ్యాయులు బాలరాజు, మండల పరి షత్, హిందూస్కూల్, ప్రధానోపాధ్యా యురాలు పి.రాహేలు, అమ్మ విశ్వ స్పందన స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, చెన్నారెడ్డిపల్లి ఉపాధ్యాయులు పి కోటి మోహన్, మీర్జా పేట ఉపాధ్యా యులు సంజీవ్ కుమార్, తుమ్మలచెరువు ఉపాధ్యాయులురామాంజనేయరెడ్డి, ఎర్రయ్య ,జిల్లా పరిషత్, గోసు శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమాలు గ్రంథపాలకుడు పీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్య ంలో నిర్వహించారు.



## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో గురువారం పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. పావులూరు రోడ్డులోని ఓ వీధిలో పూరిగుడిసెలో జరుగుతున్న పేకాటపై సమాచారం మేరకు ఇంకోల్లు ఎస్సై జి. సురేష్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి రూ.7,800 నగదు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్నవారిని కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

# మైనారిటీల పక్షపాతి కూటమి ప్రభుత్వం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ముస్లిం, మైనారిటీ వర్గాల సంక్షేమానికి కృషిచేస్తూ మైనారిటీల పక్షపాతిగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముస్లిం సోదరుల హృదయాల్లో నిలిచినట్లు మండలంలోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి సీనియర్ నాయకులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రపూర్, మహారాష్ట్ర) అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం కింద 90కోట్ల రూపా యలు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు టిడిపి కూటమి ప్రభుత్వం ముస్లిం, మైనారిటీ వర్గాల సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని అందుకు నిదర్శనం ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనాలు విడుదల అని నాయబ్ రసూల్ అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ముస్లింలకు సముచిత స్థానం కల్పించి ప్రత్యేక గుర్తింపు కూటమి ప్రభుత్వం ఇచ్చినట్లు అంతేకాకుండా టిడిపి మైనారిటీలకు అండగా ఉంటున్నట్లు తెలుగుదేశంలో ముస్లింలకు ప్రత్యేకస్థానం ఇస్తున్నందుకు టిడిపి అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా ఇమామ్, మౌజన్ల వేతనాల విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు ఫరూక్, లోకేష్, ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు షేక్ బడేనాయబ్ రసూల్ అన్నారు.



## చాకుతో దాడి గిరిజనుడి మృతి



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: మండలంలోని పెద్దమం తనాల చెంచుగూడెంలో చాకు తో దాడి చేయగా ఒక చెంచు గిరిజనుడు మృతి చెందిన సంఘటన గురువారం సాయం త్రం జరిగింది. మృతుని బంధువుల కథన ప్రకారం. పెద్ద మంతనాల చెంచుగూడెనకు చెందిన అర్తి అంకన్న భార్యకు అదే చెంచు గూడెమునకు చెందిన అర్తి నాగన్న మందు తాపాడు. నా భార్యకు మందు ఎందుకు తాపావు అని, అర్తి అంకన్న అర్తి నాగన్నను అడగగా ఇద్దరికీ ఘర్షణ జరిగింది. అర్తి నాగన్న చాకుతో అర్తి అంకన్న గుండెపై పొడిచాడు. అర్తి అంకన్న అక్కడికి అక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎర్రగొండపాలెం సిఐ కె అజయ్ కుమార్ దోర్నాల ఎస్ఐ వి.మహేష్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కల్లూరు గ్రామ పాఠశాల ఉపాధ్యాయులపై ఆరోపణ

కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు మండలంలోని కల్లూరు గ్రామ పంచాయతీలో ఉన్న పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు విద్యార్థినిపై అనుచిత ప్రవర్తన ప్రదర్శిస్తున్నట్టు పలు నిందారోపణలు గురువారం చోటు చేసుకున్నాయి. ఈ విషయంపై కురిచేడు మండల విద్యాశాఖ అధికారి వస్త్ర నాయక్ ను సమాచారం కోరగా ఆయన మాట్లాడుతూ మా అందిన సమాచారం మేరకు ఒక హెడ్మాస్టర్ ని సమాచార సేకరణకు పంపించడం జరిగిందని ఈ విషయంపై లోతైన విచారణ చేస్తున్నామని మాకైతే ఎవరు ఎలాంటి ఫిర్యాదు ఈ విషయంపై ఇవ్వలేదని, అయినా జిల్లా అధికారుల దృష్టిలో ఉంచామని ఆయన తెలిపారు. ఆరోపణ ఎదురుకుంటున్న ఉపాధ్యా యుని ఈ విషయంపై వివరణ కోరగా విద్యార్థినిలపై ఎలా ంటి అనుచిత ప్రవర్తన ఎప్పుడు నేను చేయలేదని కావాలని ఇలాంటి ఆరోపణలు కట్టుకథలు నాపై చేస్తున్నారని వాపోయాడు. ఏది ఏమైనప్పటికీ ఏమి జరిగిందనేది నిజా నిజాలు ఉన్నతాధికారుల విచారణలో తెలియనుంది.

## సుధాకర్‌కు డిప్యూటీ ఎంపిడివోగా పదోన్నతి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మండల పరిషత్ కార్యాలయంలో పనిచేయుచున్న ఆవల సుధాకర్ కు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి లభించింది కల్పిస్తూ ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందిన సుధాకర్ను ఎంపీడీవో కల్పన కార్యాలయ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.

## క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే తగ్గింపు సాధ్యం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: క్యాన్సర్‌ను ముందస్తుగా మొదటి దశలోని గుర్తిస్తే తదుపరి చికిత్స ద్వారా దాన్ని తేలికగా తగ్గించవచ్చునని జిల్లా డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ టి.వాణిశ్రీ వెల్లడించారు. సంతనూతలపాడు మండలం చంద్రపాలెం గ్రామంలో వేములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ పై వివిధ సర్వేలను జిల్లా డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. వాణి శ్రీ తనిఖీ చేసి అనంతరం మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని గుర్తించి క్యాన్సర్ పరీక్షలు చేయాలన్నారు. ముఖ్యంగా నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ లను ముందస్తుగా గుర్తిస్తే తేలికగా చికిత్స ద్వారా దానిని తగ్గించవచ్చు నని జిల్లా డిప్యూటీ డి.ఎం. హెచ్.ఓ. వాణిశ్రీ పేర్కొన్నారు. ఎన్సిడి, ఎల్సిడిసి, సాన్స్ సర్వేలను ఆమె తనిఖీ చేశారు. క్యాన్సర్ పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది సర్వేలలో క్యాన్సర్ను గుర్తించాలన్నారు. తద్వారా సత్వరమే వారికి చికిత్సలు అందింపజేసి క్యాన్సర్ ను పూర్తిగా తగ్గింపు చెయ్యాలని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ వాణి శ్రీ వైద్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఇ.ఓ పీ.మోహన్ రావు, ఏఎన్ఎం, అనురాధ, వైద్య శాఖ ప్రతినిధులు నాగేంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సంతనూ తలపాడు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల (బాలుర) గురువారం ఏర్పాటు చేసిన ముగింపు సభకు ముఖ్య అతిథులుగా తహసీల్దార్ సి.ఎల్.నారాయణ రెడ్డి,విద్యాశాఖాధికారి -1 చంద్రమౌళీశ్వరరావు, విద్యాశాఖాధికారి-2 డి.వెంకట రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం చాలా అవసరమని, అంబేద్కర్ ఎన్నో పుస్తకాలు చదివి అధ్యయనం చేసి మంచి జ్ఞానాన్ని సంపాదించి తద్వారా రాజ్యాంగం రచించి దేశానికి అందజేశార న్నారు. గ్రంథాలయం అనేది విజ్ఞాన భాండా గారమని గ్రంథాలయాలు చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం నవంబరు 14 నుండి 20 వరకు మనం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం ఒక గొప్ప సంస్కృతి అని తెలి పారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా గ్రంథాలయాల ప్రాముఖ్యత, పఠన సంస్కృతి అభివృద్ధి, విద్యార్థుల్లో జ్ఞానపిపాస పెంపొందిం చే విధానాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ వారం రోజుల పాటు విద్యార్థుల కోసం నిర్వహించిన పోటీలకు సంబంధించిన పోటీలలో విజేతలైన 60 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో సహరించిన ప్రధానోపా ధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు గ్రంథ పాలకుడు కే.సత్యనారాయణ ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ టీసీ టి.శ్రీని వాసరావు, ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ ఎ.కరు ణకరరావు, ప్రిన్సిపాల్ కె.అనంత య్య, అసిస్టెం ట్ ప్రధానోపాధ్యా యుడు డి. నాగేశ్వరరావు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌షాప్ యజమానురాలిపై మున్సిపల్ సిబ్బంది



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగుల మనే విచక్షణ కోల్పోయి...మహిళల పై విచక్షణరహితంగా దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో గల ఒక షాపులో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను అమ్ముతున్నారనే సమాచారం తో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తని ఖీలు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది ఒక్కసా రిగా ఆగ్రహానికి గురై షాప్ యజమానురాలు శిరీష చేతిలో ఫోన్ లాక్కొని విచక్షణ రహి తంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన కు సంబ ంధించిన దృశ్యాలు సిసి కెమెరా లో రికార్డ్ అయ్యాయి. దీంతో శిరీష శరీరం పై పలు చోట్ల తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి లో శిరీష చికిత్సపొందుతుంది. ఈ ఘటన తో మున్సిపల్ సిబ్బంది పై వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన పై దాడికి పాల్పడిన మున్సిపల్ సిబ్బందిపై మంత్రి దృష్టికి తీసుకెళ్తానని బాధిత మహిళ శిరీష తెలిపింది.



## ఆశ్రమ పాఠశాల, గిరిజన బాలుర వసతిగృహం తనిఖీ చేసిన డిటిడబ్ల్యూ వరలక్ష్మి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని మురికిమళ్ల ఆశ్రమ పాఠశాలను బుధవారం రాత్రి డిటిడబ్ల్యూ ఎల్. వరలక్ష్మి తనిఖీ చేశారు. నెలవారీ పరిశీలనలో భాగంగా పాఠశాల వసతి పరిస్థితులు, పర్యావరణ పరిశుభ్రత, విద్యార్థుల భోజనం, తాగునీరు, ఆరోగ్య పరిస్థితులపై ఆమె పూర్తిగా సమీక్షించారు. విద్యా సామర్థ్యంపై విద్యార్థుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పెట్టుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. విద్య, వసతి, భోజనంపై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. రాత్రంతా విద్యార్థులతో కలిసి హాస్టల్లోనే బస చేస్తూ వారి దైనందిన జీవన విధానాన్ని దగ్గరగా పరిశీలించారు.మరుసటి రోజు ఉదయం పుల్లలచెరువు మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని తనిఖీ చేసిన వరలక్ష్మి, రికార్డులు, హాజరు రిజిస్టర్, వసతి గృహ పరిశుభ్రత, పరిసరాలను పరిశీలించి సూచనలు జారీ చేశారు.



## గ్రామ సభను సందర్శించిన డిఎల్పిఓ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తూమాడు గ్రామంలో పంచాయతీ పరిధిలో గ్రామసభ పంచాయతీ కార్యదర్శి మౌనిక ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ గ్రామ సభకు డివిఎల్పిఓ ఆర్ రాధ సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రామంలో స్వామిత్వ సర్వే జరిగిందా లేదా అని గ్రామసభలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మీ ఇంటికి వచ్చి కొలతలు వేశారా ఐడెంటి కార్డు అందజేశారా లేదా అంటూ ప్రశ్నించారు. ఈ సర్వే చేయడం వల్ల ఇచ్చిన ఐడెంటి కార్డును భవిష్యత్తులో ప్రజలకు ఎంతో ఉపయోగకరమని బ్యాంకుల నుంచి కూడా రుణాలు పొందవచ్చు అని మరోసారి గుర్తు చేశారు అలాగే ఇంటి పనులు గతంలో పంచాయతీ కార్యదర్శికి నగదు కట్టడం రసీదు తీసుకోవడం జరుగుతూ ఉండేదని కానీ ఇప్పుడు అంతా ఆన్లైన్ ప్రక్రియ జరగడంతో స్కానర్ ద్వారా ఇంటి పనులు చెల్లించాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, సచివాలయ స్టాఫ్ వెంకట్రావు పాల్గొన్నారు.



## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భ ట్టిప్రోలు మాటూరు రామారావు శాఖ గ్రంథాలయము నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు వచ్చే అలవాటు చేసుకోవాలని ఎంతోమంది మేధావులు గ్రంథాలయాలలో చదువుకుని ఎదిగారని సూచించారు.విశ్రాంతి ఉపాధ్యా యులు బొలిశెట్టి శ్రీనివాసరావు చదవడం నాకిష్టం మరియు డిజిటల్ గ్రంథాలయాల పై అవగాహన కల్పించారు.అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన 26 మంది విద్యార్థులకు బహుమతులు అతిథుల చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌహర్ బేగం ఎంపిపిఎస్ ఉర్దూ ప్రధాన ఉపాధ్యా యులు ఎండి కలిండ్ల ఎంపీ యుపి ఉపాధ్యాయులు నరసింహారావు,ఆలీ విశ్రాంతి గ్రంథాలయాధికారి కోట వెంకట సుబ్బారావు శాఖ గ్రంథాల యాధికారి కలపాల సుభాష్ చంద్రబోస్ పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్ల పాడు రెవిన్యూ గ్రామంలో సోమిత్ర గ్రామసభలను ముప్పాళ్ళపాడు సచివాలయం నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మన కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని అన్నారు ఎంపీడీవో రంగ సుబ్బ




రాయుడు పాల్గొని మాట్లాడుతూ ప్రతి గృహమునకు సంబంధించిన హద్దులు వారి స్థిరాస్తుల వివరములు తెలియజేయడం కోసం సామిత్ర గ్రామసభలను నిర్వహిస్తున్నామని అన్నారు. అవకాశాన్ని మండలంలోని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు దిరిశనం వెంకటేశ్వర రెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచి కూడలి అరుణాదశరథ దిరిశనం హనుమారెడ్డి, పెనుమాల బాల చెన్నయ్య, కంచం గురుస్వామి, వెండిదండి గోపాల్ రెడ్డి, గూడూరు వెలుగొండయ్య, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు కళాశాల విద్యార్థులు సోషల్ మీడియాపై అవగాహన

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులు తమఅభ్యసనలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం కార్యక్రమంలో ఆరవరోజు గురువారం సామాజిక మాధ్యమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రస్తుతం సోషల్ మీడియాను విపరీతంగా ఉపయోగిస్తున్న యువత సమాజానికి ఉపయోగపడే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని అదేవిధంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న సమాజ వ్యతిరేక అంశాలను పట్టించుకోరాదని సోషల్ మీడియా సమాజాభివృద్ధికి ఉపయోగపడేలా వినియోగించాలని తెలిపి వ్యవసాయ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలిసి సోషల్ మీడియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## 23న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: వేలమంది విద్యార్థులకు విద్యను అందించేందుకు పాఠశా లలను, కళాశాలలను స్థాపించి, ఆయుర్వేద, పశు వైద్య శాలలను ఏర్పాటు చేసిన మహాదాత శ్రీ గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతి వేడుకలు మరియు పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఈనెల 23వ తేదీన ఆదివారం ఉదయం నుంచి నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామంలో ఘనంగా జరుపనున్నట్లు శ్రీ గోరంట్ల వెంకన్న ట్రస్ట్ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ గోరంట్ల పెదవీరయ్య, ట్రస్ట్ కార్యనిర్వహణాధికారి వెలగం శ్రీనివాస్ మరియు శ్రీగోరంట్ల వెంకన్న ఓరియంటల్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.యం.రామచంద్రరావులు ఒక ప్రకటనలో పేర్కొన్నట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం మాజీ అధ్యక్ష, కార్యదర్శులు గోరంట్ల రాంబాబు, డాక్టర్ నూనె అంకమ్మరావు తెలియజేశారు.

## గ్రంథాలయాన్ని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా వినియోగించుకోవాలి: ఎంఈఓ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి గంథాలయాన్ని వచ్చి పుస్తకాలు పత్రికల ద్వారా కొత్త విషయాలు తెలుసుకోవచ్చు అని మండల విద్యాశాఖ అధికారి బత్తుల నాగేంద్ర వదన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక గ్రంథాలయంలో ఈనెల 14 తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక గ్రంథాలయ పాలకురాలు లక్ష్మీనరసమ్మ నిర్వహించారు. అయితే గురువారం ముగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బి నాగేంద్ర వదన్ పాల్గొని విద్యార్థులకు పరు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఆటల పాటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు.

## పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పుస్తక పఠనము ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారి పద్మావతి అన్నారు. గురువారం 58వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రంథపాలకులు సిహెచ్ అజయ్ బాబు అధ్యక్షత వహించారు. మండల విద్యాశాఖాధికారి పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తక పట్నం చేయాలని దాని ద్వారా జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చు అని అన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ వంశీకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులకు విద్యార్థులకు గ్రంథపాలకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ప్రజాదర్బార్

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని సత్వర పరిష్కారం కోసం దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ డా.గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ప్రజాదర్బార్ నిర్వహించునట్లు దొనకొండ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు తెలిపారు. ఈ సదావకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకొని తమ సమస్యలను ప్రజాదర్బార్‌లో వినిపించి తక్షణ పరిష్కారం పొందగలరని కోరారు.

## తిమ్మారెడ్డిపల్లెలో కోటి సంతకాల సేకరణ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల వైయస్ఆర్ సిపి అధ్యక్షులు యక్కంటి శ్రీనివాస్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి మండల వైయస్ఆర్ సిపి నాయకుల ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంల ,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు కస్తాల బాలాజీ, మండల వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ సాల్మన్‌రాజ్, నందనవనం ఎంపిటిసి నారాయణ స్వామి, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు కలికాయి నారాయణ, కోలా గురు మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మల్లెల వెలుగొండయ్య,మండల మహిళా అధ్యక్షురాలు కస్థాల బేబీ, మీనిగ రాధా, వేములపాడు కన్వీనర్ గుంటక రమణారెడ్డి, నల్లగండ్ల సర్పంచ్, కన్వీనర్ బత్తుల శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డిపల్లి కన్వీనర్ కొండపరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, వణుకూరి రామిరెడ్డి, మల్లెల నాగేంద్రారెడ్డి, భీమవరపు చెన్నయ్య, గాయం వారి పల్లి కన్వీనర్ ఇట్టెం కృష్ణ, వేసపోగు సుందరం ,బంక నరసింహులు, కాశీం,బూతపాటి కోటేశ్వ రరావు, నాలి కొండలు, వంటరా గురవయ్య, ఎలికా తిరుపతయ్య, ఎలిక శ్రీను, ఏలికా వెంకటేశ్వర్లు, వంటరా కృష్ణయ్య, వంటరా వెంకటనారాయణ, పల్నాటి బాల చెన్నయ్య, ఎలికా చిన్న తిరుపతయ్య, వంటరా గురునారాయణ, పగడాల కేశవులు, నలగాటి బ్రహ్మయ్య, ఎగిటి తిరుపతయ్య, బద్దెపూడి ఎర్రయ్య, ధారా నాగయ్య, కోడలి చిన్న ఓబులు, వేసపోగు వెంకటయ్య, కోడలి వెంకటేశ్వర్లు, వేసపోగు ఇమ్మానియేల్, బొమ్మన బోయిన కొండయ్య, గ్రామ మహిళలు, మండల నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నేత రోశిరెడ్డి మృతి




ముండ్లమూరు, మేజర్‌న్యూస్ :మండలంలోని పసుపుగల్లు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గుడాల రోశిరెడ్డి మృతి చెందారు. రోసి రెడ్డి రాజకీయ జీవితంలో ఎటువంటి పదవి ఆశించకుండా కష్టపడి పార్టీ కోసం పని చేశారని పలువురు టిడిపి నేతలు అన్నారు. మృతుడి కుమారుడు సాంబశివారెడ్డి టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఫోన్ చేసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చారు. మండల టిడిపి నేతలు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పచ్చవలో ఉపాధి పనులపై గ్రామసభలు



జరుగుమల్లి, మేజర్ న్యూస్: 2026 సంవత్సరాలకు సంబంధించి గ్రామాల్లో కొత్త పనులు గుర్తించడం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎనర్జిస్ ఏపీవో జోష్ణ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పచ్చవ గ్రామంలో గ్రామ సభలో పంచాయతీ సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చేసే పని ప్రజలకు ఉపయోగపడే విధముగా గ్రామాల పనులు గుర్తించి జాబ్ కార్డు లేని వాళ్ళకి జాబ్ కార్డు కల్పించడం పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం గురించి అవగాహన కల్పించారు. చేసే పనికి పేమెంట్ విషయాల్లో నిర్లక్ష్యం వహించకుండా వారి ఖాతాలో పడే విధముగా అధికారులు చొలవ తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి అశోక్, ఎనర్జి ఎస్ఈసి కోటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ పాల్గొన్నారు.

## జగన్మోహనరెడ్డిని కలిసిన వైసిపి నేత పులి మాల్యాద్రి



సిఎస్ పురం, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డిని మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన మండల వైసిపి యువనేత,సిఎస్ పురం పంచాయతీ వార్డుమెంబర్ పులి మాల్యాద్రి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం సాయంత్రం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జగన్ ను కలిసిన మాల్యాద్రి పుష్పగుచ్ఛం అందజేసి వైసీపీ అభివృద్ధికి చేస్తున్న కృషి పార్టీకార్యక్రమాల నిర్వాహణను వివరించగా గ్రామస్థాయిలో వైసిపిని మరింత బలోపేతం చేయాలని అధికారం సాధించడం లక్ష్యంగా పనిచేయాలని మాల్యాద్రికి జగన్మోహనరెడ్డి సూచించినట్లు పులిమాల్యాద్రి తెలిపారు. అదేవిధంగా మండలానికి చెందిన వైసిపి నాయకులు బొర్రాజు రమణయ్య(టైగర్), అంబాల శేఖర్ పలువురు జగన్‌ను కలిశారు.

## పాము కాటుకు గురై వ్యక్తి మృతి

దర్శి, మేజర్‌న్యూస్: పాముకాటు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తూర్పు వీరయపాలెంలో గురువారం చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందినఎం. వెంకటేశ్వర్లు తన ఇంటి వద్ద గల వరిగడ్డి వాము నందు గడ్డి కోసం వెళ్ళిన సమయంలో పాము కాటు గురి అయ్యాడు. వెంటనే బంధువులు దర్శి గవర్నమెంట్ హాస్పటల్‌కు బైక్ పై తీసుకొని వెళ్లారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు ఒంగోలు తరలించే క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందారు.